శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

అల్లా ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

నెల్లూరు, మార్చి 5, ప్రభాతవార్త : జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మదీనా వాచ్ అధినేత ఇంతియాజ్ ఇచ్చిన ఇఫ్తార్ విందులో ఎంపీ విపిఆర్ అల్లా ఆశీస్సులతో నెల్లూరు జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. మదీనా వాచ్ అధినేత ఇంతియాజ్ గురువారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి ఆయన పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఇంతియాజ్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ నెల శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ నెల అంటే ఖురాన్ అవతరించిన నెల అని, రోజంతా ఉపవాస దీక్షతో ఉండి, సాయంత్రం వేళ భక్తితో ప్రార్థనలు చేసి ఉపవాసాన్ని విరమిస్తారన్నారు. ఇఫ్తార్ విందు అంటే కేవలం భోజనం మాత్రమే కాదు.. అల్లా ఆశీసులు అందుకునే అవకాశమని చెప్పారు. పేదలకు దాన ధర్మాలు, తోటివారికి భోజనం అందించడం రంజాన్ లో పవిత్రమైన కార్యాలని, ఆపదలో ఆదుకున్నవారిని.. అల్లా చల్లగా చూస్తారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

పాపులేషన్ మేనేజ్మెంట్ లో దేశానికే రోల్ మోడల్ గా సీఎం చంద్రబాబు నాయుడు

గిరిజనుల్లో పేదరికం, నిరక్షరాస్యత తగ్గించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

అసెంబ్లీలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

నెల్లూరు, మార్చి 5, ప్రభాతవార్త-వైద్యం : కీలక నిర్ణయాలు తీసుకునే విషయంలో చంద్రబాబు నాయుడు దేశానికే రోల్ మోడల్ఏదైన ఒక నిర్ణయం తీసుకుంటే మిగిలిన రాష్ట్రాలు కూడా దానిని అనుసరిస్తుంటాయి పావులేషన్ మేనేజ్మెంట్ ప్రతిపాదన కూడా అలాంటిది దళితులు కుటుంబ నియంత్రణ పాటిస్తూ చిన్న కుటుంబాలుగా ఉంటున్నారు గిరిజన కుటుంబాల్లో ఎక్కువ మంది పిల్లలుంటున్నారు వైసీపీ పాలనలో గిరిజనులు ఒక బిడ్డనే స్కూలుకు పంపించేవారు కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం అమలు చేస్తున్న తర్వాత ఇద్దరు, ముగ్గురు పిల్లల్ని కూడా స్కూలుకు పంపుతున్నారు మా నియోజకవర్గంలో 50 వేల మంది గిరిజనులుంటారు... ఏ ఊరికి వెళ్లినా వారి గురించి ఆరా తీస్తుంటా చల్లా యానాదుల్లో పేదరికం మరీ ఎక్కువగా ఉంది..ఒక్కో కుటుంబంలో ఐదు మంది కంటే ఎక్కువ పిల్లలుంటున్నారు ఆ బిడ్డలను నిరక్షరాస్యత, పేదరికం నుంచి బయటకు తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది

నెల్లూరుకు రింగురోడ్డును ఏర్పాటు చేయ్యాలి

మండలిలో ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి

నెల్లూరు, మార్చి 5, ప్రభాతవార్త విద్య రాష్ట్రంలో అత్యధికంగా జనాభా కలిగిన నగరాల్లో నెల్లూరునగరం నాల్గవ స్థానంలో ఉందని, ఇంత పెద్ద నగరానికి రింగ్‌రోడ్డు అవసరం ఎంతైనా ఉందని తూర్పురాయలసీమ ఉపాధ్యా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర శాసన మండలిలో ఆయన మాట్లాడుతు 8లక్షలకు పైగా జనాభా కలిగిన నెల్లూరు కార్పోరేషన్ 150 కిలోమీటర్ల మేర విస్తరించి ఉందన్నారు. కృష్ణపట్నం పోర్టు, పారిశ్రామీకరణ, కావాల్సినంత మేరకు ప్రభుత్వ భూముల లభ్యత, భారీగా సహజ వనరులు ఉండటం వంటి సానుకూల అంశాలతో నగరం అత్యంత వేగంగా అభివృద్ధిచెందుతుందన్నారు. నగరంలో 2007లో అప్పట్లో ఏర్పాటుచేసిన మినీ బైపాస్ ఇప్పుడునగరం మద్యలో ఉందని, ప్రజల అవసరాలు, వాహనలు పెరుగుతున్న దృష్ట్యా రొడ్డపై రద్దీ ఎక్కువైందన్నారు. దీనిని నివారించి నగరంలో ట్రాఫిక్ కష్టాలను తీర్చేందుకు రింగ్ రోడ్డును ఏర్పాటుచేయాల్సి ఉంటుందన్నారు.దీనిపై సమగ్రంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

నెల్లూరు పార్లమెంట్ నాయకుల భేటీ

నెల్లూరు, మార్చి 5, ప్రభాతవార్త -వైద్యం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ నాయకుల భేటీ గురువారం జరిగింది. అనుబంధ సంఘాల కమిటీ నియామకంపై జిల్లా నాయకులు విస్తృతంగా చర్చ జరిగింది. నెల్లూరు పార్లమెంట్ అనుబంధ కమిటీల నియామక విధివిధానాలపై సమీక్షించారు. ప్రతి నియోజకవర్గానికి సమాన ప్రాధాన్యం కల్పించే విధంగా కమిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణయం. మహిళలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలనే అంశంపై ప్రత్యేక నిర్వహించారు. యువతకు ఎక్కువ అవకాశాలు కల్పించేలా నియామకాలు చేయాలని నిర్ణయించారు. త్వరలోనే అనుబంధ సంఘాల కమిటీల నియామక పక్రియ పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈ భేటీలో పాల్గొన్న నెల్లూరు పార్లమెంట్ పరిధికి చెందిన నాయకులు. జిల్లా అనుబంధ సంఘాల బలోపేతం కోసం సమన్వయంతో పని చేయాలని నిర్ణయించారు. ఈ భేటీలో పాల్గొన్న జోనల్ ఇన్‌ఛార్జి శాసనమండలి సభ్యులు రామ్ భూపాల్‌రెడ్డి, నెల్లూరు జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కావలి ఎమ్మెల్యే వెంకట కృష్ణారెడ్డి, నెల్లూరు రూరల్ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి.

శరవేగంగా పెట్రోల్ బంక్ నిర్మాణ పనులు

కోవూరు, మార్చి 5 ప్రభాతవార్త : కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాంగణ సమీపంలో పోలీస్ శాఖకు సంబంధించిన స్థలంలో పెట్రోల్ బంక్ నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. పోలీస్ శాఖకు సంబంధించిన ఈ స్థలంలో హెచ్‌పీ తమకు సంబంధించిన పెట్రోల్ బంక్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. గత పక్షం రోజులుగా యుద్ధప్రాతిపదికన పెట్రోల్ బంక్ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. పోలీస్ శాఖకు సంబంధించిన ఇంజనీరింగ్ అధికారులు చేపట్టే నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలతో ఉండాలని సంబంధిత కాంట్రాక్టర్లకు సూచనలిస్తున్నారు.

సూర్యప్రభ వాహన సేవ కార్యక్రమంలో పాల్గొన్న

కావలి ఎమ్మెల్యే దివి క్రిష్ణారెడ్డి

బిట్రగుంట, మార్చి 5, ప్రభాతవార్త : బోగోలు మండలం కొండ బిట్రగుంటలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం సూర్యప్రభ వాహన సేవను ఆలయ అధికారులు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి వాహన సేవను దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతో కళకళలాడింది. "గోవింద గోవింద" నామస్మరణల మధ్య స్వామివారి సూర్యప్రభ వాహన సేవ ఘనంగా సాగింది.ఆలయ ఈఓ ఆరవ రాధాకృష్ణ, నియోజకవర్గనేతలు పాల్గొన్నారు.

సోమశిల నీటిమట్టం

అనంతసాగరం, మార్చి 5, ప్రభాతవార్త : మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి గురువారం సాయంత్రానికి 1220 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 64.697టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 200, ఎన్ఎఫ్‌సికి 700, పెన్నా డెల్టా 500 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 98.725 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

అట్టహాసంగా "రంగడి" రథోత్సవం

భక్తులతో కిక్కిరిసిన మాడవీధులు

మొక్కులు తీర్చుకున్న భక్తులు,పుర ప్రముఖులు

నెల్లూరు, మార్చి 5, ప్రభాతవార్త-విద్య : నగరంలోని రంగనాయకులపేటలో వెలసి ఉన్న శ్రీ తల్పగిరి రంగనాధస్వామి ఉత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం రథోత్సవ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. వేలాది మంది భక్తులు రథోత్సవ కార్యక్రమానికి హాజరై స్వామి వారిని దర్శించుకుని తరించారు . తొలుత గుమ్మడికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం వేలాది మంది భక్తుల జనసందోహం నడుమ రంగనాధస్వామి దేవస్థానం నుండి రంగనాయకులపేట పురవీధుల మీదుగా రైల్వే గేటు వరకు రథోత్సవం సాగింది. అనంతరం సంతపేట నాలుగు కాళ్ల మండపం వరకు రథాన్ని నడిపించారు. ఈ రథోత్సవ వేడుకలను తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచి భక్తులు రావడంతో పురవీధులు కిక్కిరిసిపోయాయి. అలాగే రథోత్సవ కార్యక్రమం లో అడుగడుగునా భక్తులు ఉప్పు, మిరియాలు చల్లుతూ కర్పూర హారతులిచ్చి, టెంకాయలు కొట్టి తమ మొక్కులు తీర్చుకున్నారు. మంత్రి నారాయణ సతీమణి రమాదేవి , నారాయణ విద్యాసంస్థల జిఎం వెమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మంత్రి ఆనం రామానయా రాయరెడ్డి తనయుడు ఆనం శుభకర్‌రెడ్డి, జనసేన నాయకులు గుణుకుల కిశోర్, నునె మల్లికార్జున యాదవ్ తదితరులు రథోత్సవంలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు . ఈసందర్భగా ఆలయ ఈఓ ఆళ్ల శ్రీనివాసులురెడ్డిలు మాట్లాడుతూ రథోత్సవ వేడుకలకు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన భక్తులకు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వేడుకల్లో పలువురు పుర ప్రముఖులు, అధికారులు పాల్గొని రంగనాధున్ని దర్శించుకున్నారు. రథోత్సవ ఊరేగింపులో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఎప్పటికప్పుడు పారిశుధ్య నివారణ చర్యలు చేపట్టారు. విద్యుత్ శాఖ రథోత్సవం జరిగే ప్రాంతాల్లో విద్యుత్ తీగలు తగలకుండా చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా రాత్రి స్వామి వారికి పొన్న వాహనోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రథోత్సవాని కి ఉభయకర్తలుగా కే.శే అయితా సుబ్బారావు ధర్మపత్ని పద్మావతమ్మ తరపున దేవస్థానం వారు వ్యవహరించగా, రథం పుష్పాలంకరణకు ఉభయకర్తగా పైడా హేమంత్‌కుమార్, కృష్ణప్రియ వ్యవహరించారు. శ్రీ స్వామి, అమ్మవార్లకు పుష్పాలంకరణకు ఉభయకర్తలుగా కొండ్రెడ్డి రంగారెడ్డి, భరత్ కుమార్‌రెడ్డి, ఇందిరా ప్రియదర్శిని, లు వ్యవహరించారు శ్రీ తల్పగిరి క్షేత్రంలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. రథోత్సవ వేడుకల్లో పాల్గొన్న భక్తుల కోసం అడుగడుగునా పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వ్యాపారస్తులు ప్రసాద వితరణ, మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చెసారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కోవూరు పంచాయతీని మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేయండి

- శాసనసభ సమావేశాల్లో ఎమ్మెల్యే

కోవూరు, మార్చి 5 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశాల సందర్భంగా కోవూరు నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి విజ్ఞప్తులకు ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన లభించింది. దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న కోవూరు గ్రామ పంచాయతీని మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేయాలనే ప్రతిపాదనను కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గురువారం అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. 40 వేలకు పైగా జనాభా ఉన్న కోవూరుతో పాటు భౌగోళికంగా కలిసిపోయిన పడుగుపాడు, దీంతో పాటు పోతిరెడ్డిపాలెం పంచాయతీలను విలీనం చేస్తే దాదాపు 75 వేల జనాభా అవుతుందన్నారు. ఈ కారణంగా ఈ ప్రాంతం మరింత వేగవంతంగా అభివృద్ధి అయ్యేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. దీనిపై పురపాలక శాఖ మంత్రి డాక్టర్ నారాయణ సానుకూలంగా స్పందిస్తూ స్థానిక ప్రజల ఆకాంక్షల మేరకు కోవూరు పంచాయతీని మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణాన్ని గ్రేడ్-2 మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేసినందుకు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బుచ్చి పట్టణంలో నిధుల కొరత ఉందని సభ దృష్టికి తీసుకువచ్చారు. గ్రేడ్-2 స్థాయికి తగ్గట్టుగా సిబ్బంది నియామకం, డ్రైన్లు, రోడ్ల నిర్మాణానికి అదనపు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. గుడిపల్లి రేబాల కాలువ వద్ద ప్రొటెక్షణ్ వాల్ నిర్మించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. దీనికి కూడా పురపాలక శాఖ మంత్రి స్పందించి అభివృద్ధికి తగిన నిధులు కేటాయిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

అంగరంగ వైభవంగా సాగిన రంగడి రథోత్సవం

- రథోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి నారాయణ సతీమణి రమాదేవి

- రంగనాథుని రథంపై ఉపుప, మిరియాలు చల్లి మొక్కులు తీర్చుకున్న రమాదేవి

- రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి.. ప్రజలు చల్లగా ఉండాలి

- రంగనాథుని వేడుకున్న రమాదేవి

నెల్లూరు, మార్చి 5, ప్రభాతవార్త -వైద్యం నెల్లూరులో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడుతోంది. తల్పగిరి రంగనాథ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం జరిగిన రథోత్సవంలో రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి పాల్గొన్నారు. సర్వాలంకార శోభితులై రథంలో కొలువుదీరిన స్వామి అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, నెల్లూరు ప్రజలు అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆ రంగనాథుడిని వేడుకున్నట్లు తెలిపారు. ఉప్పు, మిరియాలు చల్లధాన్ని లాగితే కోరిన కోర్కెలు తీరుతాయి అనేది భక్తుల ప్రగాఢ విశ్వాసమన్నారు. విదేశాల్లో ఉన్న నెల్లూరు వాసులు సైతం ఈ ఉత్సవాలకు తరలిరావడం విశేషమని తెలిపారు. మంత్రి నారాయణ పర్యవేక్షణలో భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా దేవాదాయ శాఖ, ఆలయ కమిటీ అద్భుతమైన ఏర్పాట్లు చేశాయని, ఎటువంటి తొక్కిసలాటలకు తావు లేకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత కల్పించారని ఆమె ప్రశంసించారు. రేపు జరగనున్న తెప్పోత్సవానికి అంచనాలకు మించి భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉన్నారని రమాదేవి.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు, ఆలయ చైర్మన్ లెక్కల వెంకరెడ్డి, నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు భారీ స్థాయిలో స్థానిక ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరులో ప్రకృతి వ్యవసాయంపై డీబ్రీఫింగ్ సమావేశం

నెల్లూరు అగ్రికల్చర్, మార్చి 5, ప్రభాతవార్త : నెల్లూరు నగరంలోని Poojitha Grand Hotel లో ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలపై డీబ్రీఫింగ్ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా వ్యవసాయ అధికారి (DAO) సత్యవాణి, ప్రాంతీయ సాంకేతిక సమన్వయకర్త (RTC) రవిచంద్ర ప్రసాద్, Rythu Sadhikara Samstha జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ (DPM) కన్నయ్య హాజరయ్యారు. జిల్లాలోని రైఎస్ఎస్ క్యాడర్ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి మాట్లాడుతూ జిల్లాలో ఎల్ఎన్ఎ ప్రభావం గురించి వివరించారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రైతులు సాగులో ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ విత్తనాలు వేసి జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. జిల్లాలో మట్టి నమూనాలు సేకరణ కార్యక్రమాన్ని రైతు సాధికార సంస్థ క్యాడర్ సమర్థవంతంగా నిర్వహించినందుకు వారిని ఆమె అభినందించారు. అలాగే ప్రకృతి వ్యవసాయాన్ని మరింత విస్తృతంగా ప్రోత్సహిస్తూ రైతులకు అవగాహన కల్పించి, ఈ విధానాన్ని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో రైతు సాధికార సంస్థ క్యాడర్ సభ్యులు పాల్గొని జిల్లాలో కొనసాగుతున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలపై సమీక్షించారు. ఇందులో pmds విత్తన గుళికల తయారీ విధానం మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలపై కూడా చర్చించి తగిన నిర్ణయాలు తీసుకున్నారు.

రాపూరులో ప్రభుత్వ భూములలో లే అవుట్‌లు

..హెచ్చరిక బోర్డులతో సరిపెడుతున్న రెవెన్యూ

..కబ్జాదారులపై చర్యలు శూన్యం

రాపూరు, మార్చి 5, ప్రభాతవార్త : ఎంతో విలువైన ప్రభుత్వ భూములను రాపూరులో కోంత మంది భూ భకాసురులు యదేచ్ఛగా అక్రమించుకోని లే అవుట్‌లు వేస్లూ కోట్లాది రూపాయిలు అర్జిస్తున్నారు. అయితే ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు కబ్జా దారులకు సహాయ సహకారాలు అందిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సాక్షాత్తూ మండల కేంద్రంలోనే మద్దెలమడుగు సెంటర్‌లో ఎంతో విలువైన కోట్లాది రూపాయిల ప్రభుత్వ భూములలో కబ్జా దారులు మొక్కలు తీసి పట్టపగలే బహిరంగంగా లే అవుట్‌లు వేస్తున్నప్పటికి రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ అక్రమణలపై ఎవరైనా ఫిర్యాదు కాని, సోషల్ మీడియాలో పోస్టులు కాని వచ్చిన తరువాత తీరికగా ఆ భూముల వద్దకు వెళ్లి అందులో ఇది ప్రభుత్వ భూమి ఇందులో ఎవ్వరూ ప్రవేశించరాదు అన్న బోర్డులు ఏర్పాటు చేస్తున్నారే కాని ఆ భూములు ఆక్రమించిన వారిపై పోలీస్ స్టేషన్‌లో కేసులు నమెదు చేసి భూములు చదును చేసిన యంత్రాలను సీజ్ చేసిన పాపన పోవడం లేదు. ఇప్పటికైనా జిల్లా రెవెన్యూ ఉన్నతాధికారులు రాపూరు మండలంలోని మద్దెలమడుగు సెంటర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద వున్న భూములపై ఇతర మండలాలకు చెందిన అధికారులచే సర్వే నిర్వహించి ఎంత మేర ప్రభుత్వ భూములు వున్నయి, ఎంత మేర అక్రమణలకు గురై వున్నాయి, పట్టాలు వున్న భూములకు సంబందించిన పట్టాలు ఒరిజనలా లేక నకిలియా అన్న విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి అక్రమణ దారులపై చర్యలు తీసుకోని విలువైన ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అవసరం ఎంతైనా వుంది.

పెళ్లి అంటే ఒప్పందం కాదు.. ఒక పవిత్ర బంధం

కోవూరు, మార్చి 5, ప్రభాతవార్త : విద్యా వ్యవస్థలో కుటుంబ విలువలను పాఠ్యాంశంగా చేర్చాలి. బాల్యం నుంచే కుటుంబ విలువల బోధన అవసరం. పెళ్లి పెటాకులైతే.. పిల్లల భవిష్యత్తు అగమ్యగోచరం. పెరుగుతున్న విడాకులపై ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆందోళన. ఆంధ్రప్రదేశ్ శాసనసభలో జనాభా పెరుగుదల, లింగ సమానత్వం మరియు సంతానోత్పత్తి రేటు తగ్గుదలపై జరిగిన చర్చలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆసక్తికరమైన అంశాలను లేవనెత్తారు. రాష్ట్రంలో ప్రస్తుతమున్న 1.5 సంతానోత్పత్తి రేటు భవిష్యత్తులో 2.1కి చేరుకోకపోతే రాష్ట్రం జనాభా సంక్షోభంలో పడే ప్రమాదం ఉందన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆందోళనను ఆమె బలపరిచారు. ఈ సందర్భంగా సమాజంలో పెరుగుతున్న విడాకుల సంఖ్య పట్ల ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వివాహమైన కొద్ది కాలానికే, ఒకరిద్దరు పిల్లలు పుట్టిన తర్వాత దంపతులు విడాకులు తీసుకోవడం వల్ల ఆ పసిబిడ్డల భవిష్యత్తు అంధకారమవుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సామాజిక సమస్యకు పరిష్కారంగా యువతకు కుటుంబ వ్యవస్థ ప్రాధాన్యతను, భారతీయ సంప్రదాయాలను బాల్యం నుంచే వివరించాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచే కుటుంబ విలువలు బాధ్యతలు మరియు కలిసి ఉండటం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం "కుటుంబ విలువలుసంప్రదాయాలు" అనే అంశాన్ని విద్యా వ్యవస్థలో ఒక పాఠ్యాంశంగా చేర్చాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచించారు. యువతలో మారుతున్న జీవనశైలి వల్ల విడిపోవడమే పరిష్కారమనే ధోరణి పెరుగుతోందని దానిని అరికట్టాలంటే నైతిక విలువల బోధన అత్యంత ఆవశ్యకమని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఈ చర్చ సందర్భంగా తమ అభిప్రాయాన్ని వెల్లడించారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి

- ఎస్పై నాగార్జునరెడ్డి

ఇందుకూరుపేట, మార్చి 5, ప్రభాతవార్త ప్రస్తుత డిజిటల్ యుగంలో మనుషుల కంటే సాంకేతికత వేగంగా మారుతోంది. ఇదే అదునుగా సైబర్ నేరగాళ్లు ప్రజలను నిలువునా దోచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇందుకూరుపేట ఎస్సై నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఇందుకూరుపేట మండలం ముదివర్తిపాలెం గ్రామంలో నిర్వహించిన సైబర్ నేరాల అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సైబర్ నేరగాళ్లు అనుసరించే కొత్త పద్ధతులపై ఆయన వివరించారు. బ్యాంకు అధికారులమంటూ ఫోన్ చేసి ఓటీపీ లేదా పిన్ నంబర్లు అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పవద్దని హెచ్చరించారు. బ్యాంకు సిబ్బంది ఎప్పుడూ ఫోన్ కాల్ ద్వారా వ్యక్తిగత వివరాలు అడగరు. సోషల్ మీడియాలో వచ్చే అనుమానస్పద లింకులను క్లిక్ చేయవద్దని ఆకర్షణీయమైన ఆఫర్లు లేదా గిఫ్ట్ వోచర్ల పేరుతో వచ్చే మెసేజ్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తెలియని వ్యక్తులకు నగదు బదిలీ చేయవద్దని, కేవైసీ అప్‌డేట్ పేరుతో వచ్చే నకిలీ సందేశాలను నమ్మి మోసపోవద్దని కోరారు. తక్షణ రుణం ఇచ్చే యాప్‌ల విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఇవి వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించి బ్లాక్ మెయిల్ చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఒక వేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైతే, భయపడకుండా వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని లేదా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.సైబర్ క్రైమ్.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్సై తెలిపారు. అలాగే స్థానిక పోలీసులకు సమాచారం అందించడం ద్వారా త్వరితగతిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, స్థానిక ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రంజాన్ అంటే త్యాగం.. క్రమశిక్షణకు నిదర్శనం

– పొంగూరు రమాదేవి – 48వ డివిజన్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న రమాదేవి – అభివృద్ధికి కులం, మతం ఉండవు – అందరి మేలే మా లక్ష్యం – ముస్లిం సోదరీమణుల సంకల్ప బలం మనందరికి ఆదర్శం – రమాదేవి – ప్రేమ, శాంతి, సహనం, ఇదే రంజాన్ సందేశం

నెల్లూరు, మార్చి 5, ప్రభాతవార్త –వైద్యం : 48వ డివిజన్ పరిధిలోని మీరామోద్దీన్ దర్గా కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి రమా దేవి ముఖ్య అతిథిగా పాల్గొని ముస్లిం సోదర సోదరీ మణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భానుడి భగభగలను సైతం లెక్కచేయకుండా ముస్లింలు పాటించే కఠిన ఉపవాస దీక్షలు వారి అచంచల భక్తికి, క్రమశిక్షణకు నిదర్శనమని కొనియాడారు. రంజాన్ అంటే కేవలం ఉపవాసం మాత్రమే కాదని, అది త్యాగానికి, జకాత్ వంటి సేవా గుణాలకు ప్రతీక అని పేర్కొన్నారు. అభివృద్ధికి కులం, మతం ఉండవని, అందరి మేలే లక్ష్యంగా మంత్రి నారాయణ నిరంతరం శ్రమిస్తున్నారని, మైనార్టీల సంక్షేమానికి తాము ఎప్పుడూ కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. మన గంగా జమునా తెహజీబ్(మత సామరస్యం) ఇలాగే వర్ధిల్లాలని, అల్లాహ్ దీవెనలతో అందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆమె మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేయర్ దేవరకొండ సుజాత అశోక్, డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్, 42వ డివిజన్ కార్పొరేటర్ కరిముల్లా, 48వ ఇన్‌చార్జి కీర్తి, డిస్టిక్ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ మైనుద్దిన్, డివిజన్ కో క్లస్టర్ జాఫర్, స్టేట్ మైనార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నౌషాద్, నసీమ, యూనస్, ముజీప్, ఉస్మాన్, స్థానిక టీడీపీ ముఖ్య నేతలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గురుకులాలలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

ఉదయగిరి, మార్చి 5, ప్రభాతవార్త : ఉదయగిరి మండల పరిధిలోని గండిపాలెం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉదయగిరి తహసీల్దార్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాసంస్థకు చెందిన వాల్‌పోస్టర్‌ను తహసీల్దార్ ఎల్.రామ్మోహన్ గురువారం ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ 2026 నుండి 27 విద్యా సంవత్సరానికి సంబంధించిన నా గురుకులాలలో 5,6,7,8 తరగతులతో పాటు ఇంటర్, డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 31వ తేదీ లోగా విద్యార్థులు ఆన్‌లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఐదవ తరగతిలో అన్ని సీట్లు ఆరవ తరగతి 7వ తరగతి 8వ తరగతిలో మిగిలి ఉన్న సీట్లకు ఏప్రిల్ 24న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నెల్లూరులో ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. అలాగే ఇంటర్ డిగ్రీ ప్రథమ సంవత్సరానికి సంబంధించిన ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం రెండున్నర నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్నట్లుగా వివరించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా అన్నదానం

కోవూరు, మార్చి 5 ప్రభాతవార్త : కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయి మందిరంలో గురు వారం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదా యబ ద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వైభవంగా అన్నదాన కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా దాసరరాజు హిమవతి, కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

కండలేరులో 52.460 టీయంసీల నీటిమట్టం

రాపూరు, మార్చి 5, ప్రభాతవార్త : మండలంలోని కండలేరు జలాశయంలో గురువారం ఉదయానికి 52.460 టీయంసీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఎఇ అనీల్ కుమార్ తెలిపారు. జలాశయం నుండి హైలెవల్ కెనాల్ ద్వారా 240 క్యూసెక్కులు, లోలెవల్ స్లూయిస్ ద్వారా 100 క్యూసెక్కులు,కండలేరు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 2240 క్యూసెక్కుల చోప్పున మొత్తం 2580 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

గండిపాలెం గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



ఉదయగిరి, మార్చి 5, ప్రభాతవార్త : ఉదయగిరి మండల పరిధిలోని గండిపాలెం శ్రీ గంగమ్మ తల్లి ఆలయంలో గురువారం ఆలయ చైర్మన్ పాముల రమణయ్య వెంకట రత్నమ్మ దంపతుల ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి గోత్రనా మాలతో అర్చనలు చేయించుకున్నారు. అనం తరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అభివృద్ధికి మరింత కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్‌తో పాటు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్ ఫలితాలలో జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

వింజమూరు, మార్చి 5, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న జాతీయ ఉపకార వేతనాల(నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్) కు వింజమూరులోని జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు అలాగే గుండెమడగల పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించారు. గురువారం రోజు ఫలితాలు విడుదల అయ్యాయి. గత ఏడాది నవంబర్లో నిర్వహించిన పరీక్ష రాసిన విద్యార్థులు స్థానిక బాలుర ఉన్నత పాఠశాలల నుండి 22 మంది గుండె మడగల పాఠశాల నుండి ఏడు మంది విద్యార్థులు విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంపికైన విద్యార్థుల పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు ఇచ్చిన ప్రత్యేక శిక్షణతో ప్రతిభా పరీక్షల్లో ఇంత మంది విద్యార్థులు అర్హత సాధించడం అభినందనీయమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. పట్టుదలతో చదువుకోవడం వల్లనే ఉప కార వేతనాలు పొందడానికి అవకాశం లభించిందని ప్రతి ఏటా తమ పాఠశాల ఉపాధ్యాయులు ఎంతో నిబద్ధతతో ప్రత్యేక తరగతులను నిర్వహించి ప్రతిభా పరీక్షలో పాల్గొనే విధంగా తర్ఫీదును ఇస్తారని, వారు చూపే ప్రత్యేక చొరువ ఎంతగానో విద్యార్థులకు ఉపయోగపడుతుందన్నారు. దీంతో ఎంపికైన విద్యార్థులు వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

50వ సారి రక్తదానం చేసిన డాక్టర్ మాధవరెడ్డి

కావలి, మార్చి 5 ప్రభాతవార్త : ప్రసవించే తలులలు, తలసేమియా బాధిత చిన్నారుల ప్రాణాలను కాపాడేందుకు యువత ముందుకు వచ్చి రక్తదానంచేయాలని రోటరీ క్లబ్ ప్రముఖులు డాక్టర్ కూరపాటి మాధవరెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాల్లో భాగంగా శ్రీలక్ష్మి ఇన్‌స్టూట్‌ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల నిర్వాహకులు, రోటరీ ఇంటర్‌నేషనల్ 3160 జిల్లా గవర్నర్ ఎలక్ట్ డాక్టర్ కె.మాదవరెడ్డి మాట్లాడుతూ వేసవికాలంలో రక్తం కొరత కారణంగా ప్రసవించే మహిళలు, తలసేమియా బాధిత చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొంటారని, దానిని అదికమించేందుకు ఈ రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో డాక్టర్ మాధవరెడిడ 50వ సారి రక్తదానం చేయగా రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, వైస్ ఛైర్మెన్ కె.హరినారపరెడ్డి రోటరీక్లబ్ ఆప్ కావలి అధ్యక్షులు ఏ.రమేష్‌రెడ్డి ప్రముఖ రోబెరియన్ పేరూరి కొండలరావు తదితరులు ఆయనను అభినందించారు. ఈ శిబిరంలో 35మంది రక్తదానం చేశారు.

పన్ను బకాయిల చెల్లించి గ్రామ పంచాయతీ అభివృద్ధికి తోడ్పడాలి

విడవలూరు, మార్చి 5, ప్రభాతవార్త : మండలంలోని విడ వలూరు, అలగానిపాడు, దండిగుంట, గాదెలదిన్నె గ్రామపం చాయతీలలో ఇంటి పన్ను వసూలును కావలి డి ఎల్ పి ఓ వెంకటరమణ గురువారం సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో ఆయన మాట్లాడుతూ గ్రామపం చాయతీకి పన్ను బకాయిలు ఉన్నవారందరూ ఆర్థిక సంవ త్సరం పూర్తి అవునన్నది. ప్రజలు ఖచ్చితంగా బకాయిలు చెల్లిం చి పంచాయతీ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నగేష్ కుమారి, పంచాయతీ కార్యదర్శులు జగదీష్, సుమంత్, రాధా కుమారి, సుమన్, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీలో అట్టడుగున లా అండ్ ఆర్డర్

నెల్లూరు, మార్చి 5, ప్రభాతవార్త : గంజాయి, హత్యల రాజ్యంగా రాష్ట్రం వైయస్సార్సీపీ నేతలపై భారీగా అక్రమ కేసులు రాష్ట్రంలో ప్రజాపాలన బదులు పొలిటికల్ గవర్నెన్స్ కోర్టు తీర్పులనూ ఉల్లంఘిస్తున్న వైనం ఆగ్రహం వ్యక్తం చేసిన వైయస్సార్సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మనోహర రెడ్డి నెల్లూరు వైయస్సార్సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మనోహర రెడ్డి. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే పోలీసుల అక్రమ అరెస్టులు రాష్ట్రంలో సమర్థవంతమైన అధికారులు ఉన్నప్పటికీ, ప్రభుత్వం వారిని ప్రత్యర్థి రాజకీయ పార్టీలను వేధించడానికి ఖిప్రైవేటు సైన్యంఖిలా వాడుకుంటోందని వైయస్సార్సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మనోహర రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం, హోంమంత్రి నియోజకవర్గాల్లో హత్యలు, అత్యాచారాలు, గంజాయి విక్రయాలు యధేచ్ఛగా జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజా పాలన కాకుండా ఖిపొలిటికల్ గవర్నెన్స్ ఖి (రాజకీయ పాలన) నడుస్తోందని, శిలాఫలకాలను పగలగొట్టడం నుంచి భౌతిక దాడుల వరకు విధ్వంసమే ధ్యేయంగా కూటమి నేతలు ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తారు.నెల్లూరులోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని కేంద్ర ప్రభుత్వ గణాంకాలు మరియు క్రైమ్ బ్యూరో రికార్డుల ప్రకారం దేశంలోనే ఏపీ అట్టడుగు స్థానంలో నిలిచిందని వైయస్సార్సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మనోహర రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లాలో వైయస్సార్సీపీ నేతలపై కక్షసాధింపు చర్యలు తారాస్థాయికి చేరాయని మండిపడ్డారు.మాజీ మంత్రి కాకాణిపై 20కి పైగా అక్రమ కేసులు బనాయించిన కూటమి ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు. చివరకు ప్రెస్ మీట్లు పెడితే వాటిపైనా కేసులు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు."సూపర్ సిక్స్ హామీల వైఫల్యం నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే ఈ డైవర్షన్ పాలిటిక్ చేస్తున్నారని. చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ప్రతి అధికారి పేరును డిజిటల్ డెయిరీలో నమోదు చేసి.భవిష్యత్తులో ప్రభుత్వం మారిన తర్వాత చట్టపరమైన శిక్షలు తప్పవు" అని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు ఆపి, శాంతిభద్రతల పరిరక్షణపై దృష్టి సారించాలని.లేనిపక్షంలో న్యాయస్థానాల ద్వారా గట్టి పోరాటం చేస్తామని మనోహర రెడ్డి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఇంకా ఏమన్నారంటే.

బాబాకు విశేష అలంకరణ పూజ

విడవలూరు, మార్చి 5, ప్రభాతవార్త : మండల కేంద్రంలో వెలసియున్న సాయిబాబాకు ఉదయం అర్చకులు పాలాభిషేకం, అర్చన, పూలంకరణ, హోమం వైభవంగా నిర్వహించారు.భక్తులు ఆలయ ప్రాంగణంలో స్వామివారిని సాయిరాం అంటూ పల్లకిలో ఊరేగించారు. భక్త భజన మండలి వారు భక్తి గీతాలు ఆలపించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ సేవకులు మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా ఏటూరు పరంధామ రెడ్డి, శ్యామలమ్మ దంపతులు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

పార్టీ గెలుపుకు శక్తి వంచన లేకుండా కృషి

అధికారం వచ్చిన తరువాత పెత్తనం మరొకరికి

వెంకటాచలం, మార్చి 5, ప్రభాతవార్త : పార్టీ గెలుపు కోసం నిరంతరం శ్రమించి కృషి చేశామని పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించి మరొకరు గ్రామంలో పెత్తనం చేయడం దారుణమని సాగునీటి సంగ అధ్యక్షులు కుంచా శ్రీనివాసులు యాదవ్ మండల బిజెపి అధ్యక్షులు అసనాపురం శ్రీనివాసులు, ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటాచలంలోనే భాజపా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామానికి ఏ అభివృద్ధి పనులు వచ్చినా గ్రామస్తులు గాని కనీసం ఎంపీటీసీ గాని తమను సంప్రదించకుండా వైసీపీ నాయకులతో కుమ్మక్కై రాజకీయంగా అనకదొక్కాలనుకోవడం చాలా దారుణం అన్నారు. తన సతీమణి సర్పంచ్ గా ఉన్న సమయంలో గ్రామంలో సిమెంట్ రోడ్డు వాటర్ ప్లాంట్ వీధి దీపాలు ఎవరు హయాంలో గ్రామం అభివృద్ధి చేరిందో గ్రామస్తులకు తెలుసు అన్నారు. 50 ఎకరాలు అమ్ముకొని రాజకీయం చేశానని చెప్తున్నావ్ ఏనాడైనా సొంత నిధులతో గ్రామంలో అభివృద్ధి చేసిన దాఖలాలు లేవన్నారు. కూటమి ప్రభుత్వంలో ఉండి గ్రామంలో వైసీపీ నాయకులతో కలిసి నన్ను ఇబ్బందికి గురి చేస్తూ వాసం కాదని గుర్తు చేశారు. హైస్కూల్లో పిల్లలకు అనువుగా ఉండేందుకు బస్సు షెల్టర్ నిర్మిస్తున్నాం ఎమ్మెల్యే దగ్గర లెటర్ తీసుకొని జెమినీ కంపెనీ తో మాట్లాడి ఎమ్మెల్యే గారి సహకారంతోనే బస్సు షెల్టర్ నిర్మాణం చేపడుతున్నామన్నారు. ప్రధాన మార్గాల్లో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కష్టపడిన కార్యకర్తలకు పనులు ఇచ్చారని చెప్పటం సిగ్గు సేటు అన్నారు. కార్యక్రమంలో భాజపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇది బాలాజీ నగర్ పరిస్థితి

ఉదయగిరి, మార్చి 5, ప్రభాతవార్త : నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలోని బాలాజీ నగర్‌లో ఉన్న రోడ్డుపై ఈ సుందర దృశ్యం ఉంది. ఇప్పటి నుండి కాదు గత 15 సంవత్సరాల నుండి ఈ మురికి ప్రవాహం ఇలాగే ఉంది. ఇక్కడ ఒక నవోదయ కోచింగ్ సెంటర్‌తో పాటు రెండు స్కూల్స్ ఒక జూనియర్ కళాశాల ఉన్నాయి. పిల్లలు ఈ దారిలో వెళ్తూ ఎన్నో సార్లు కాలు జారి బురదలో పడిన సందర్భాలు ఉన్నాయి. వృద్ధులు అయితే ఈ దారిలో నడవటం కూడా మానేశారు. అంతే కాకుండా ఎన్నో అంటు వ్యాధులకు ఈ మురుగు కారణం అవుతుంది. ప్రస్తుతం ఉదయగిరిలో శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో సిమెంటు రోడ్ల పండుగ జరుగుతుంది. ఇప్పుడైనా ఈ పది మీటర్ల దూరం రోడ్డు నిర్మించి మురుగు నుంచి విముక్తి కలిగించాలని స్థానికులు కోరుతున్నారు.

ఉదయగిరిలో పుచ్చకాయలకి బలే గిరాకి

ఉదయగిరి,మార్చి 5, ప్రభాతవార్త : ఎండలు రోజు రోజుకు తీవ్ర రూపం దాల్చుతుండడంతో ప్రజలు చల్లటి పానీయాలు పదార్థాలు తీసుకొని సేద తీర్చాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఓ రైతు ఉదయగిరి పంచాయతీ బస్టాండ్ సెంటర్లో పుచ్చ కాయలు తీసుకురావడంతో ప్రజలు వాటి కొనుగోలుకు ఎగబడ్డారు. ఈ ఏడాది ఎండలు అధికంగా ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో రానున్న రోజులు ఏ విధంగా ఉంటాయో అని ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

సొంత నిధులతో సైడు కాలువలకు మూత బండలు

రాపూరు, మార్చి 5, ప్రభాతవార్త : మండలంలోని గోనుపల్లి గ్రామంలోని వడ్డిపాళెంలో ఎన్నికలలో ఇచ్చిన హామీలలో బాగంగా గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుడు ఈగా రాజా రెడ్డి సైడు కాలువలపై సొంత నిధులతో మూత బండలను గురువారం ఏర్పాటు చేశారు. గతంలో కాలువలపై మూత బండలు లేకపోవడంతో అందులో ప్లాస్టిక్,ఇతర చెత్త పెరుకోని పోయి డ్రైనేజి నీరు బయటకు వెల్లక ప్రజలు అనేక ఇబ్బందులు పడేవారు. ఇంతే కాక చిన్న పిల్లలు, పశువులు కాలువపై మూతలు లేక అందులో పడిన సందర్భాలు వున్నాయి. ఎట్టకేలకు రాజా రెడ్డి దాతృత్వంతో కాలువపై బండలు ఏర్పాటు చేయడంతో వడ్డిపాళెం వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో ఆత్మకూరులో మహిళాదినోత్సవం

ఆత్మకూరు, మార్చి 5, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్, నెల్లూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆత్మకూరులోని రవితేజ కళ్యాణమండపంలో 8వ తేదీ ఆదివారం అంతర్జాతీయ మహిళాదినోత్సవం నిర్వహిస్తున్నామని ఎపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఆర్.వెంకటేశ్వర్లురెడ్డి తెలిపారు. సమాజంలో అనేక రంగాల్లో మహిళల ప్రాధాన్యత పెరుగుతున్నప్పటికీ ఇంకా ఎదుర్కొంటున్న సమస్యలు – పరిష్కారాలు,మహిళలు మరియులు బాలికల హక్కులను ముందుకు తీసుకెళ్ళడం , జ్ఞానం, వనరులు ఇవ్వడం ద్వారా లింగసమానత్వాన్ని పొందడం , మహిళా సాధికారతను పెంపొందించడం తదితర అంశాలపై చర్చించి మహిళలను చైతన్యపరిచే ఉద్దేశంతో ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్‌డిఒ బి.పావని, తహసిల్దార్ పి.పద్మజాకుమారి, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొంటారని, వివిధ రంగాల్లో సేవలు అందించిన వారిని సన్మానిస్తామని జిల్లా అధ్యక్షుడు అల్లంపాటి సురేంద్రరెడ్డి, కార్యదర్శి మల్లిఖార్జున్, జిల్లా కార్యవర్గ సభ్యుడు సి.హెచ్.శివకుమార్, మండల ప్రధాన కార్యదర్శి ఎస్.శివరామిరెడ్డి లు తెలిపారు.

7న శ్రీ ప్రసన్నుడి తెప్పోత్సవం

బిట్రగుంట, మార్చి 5, ప్రభాతవార్త : బోగోలు మండలం కొండబిట్రగుంట లోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పుష్కరిని దిగువ భాగాన ఈనెల 7వ తేదీ రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి తెప్పోత్స వాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తల మండల చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి, కార్యనిర్వాహణాధికారి అరవ రాధాకృష్ణ తెలిపారు. ఈ నెల నాలుగో తేదీ రాత్రి నిర్వహించిన తెప్పోత్స వంలో అపశృతులు చోటు చేసుకోవడంతో తెప్పోత్స వ నిర్వహణ కార్యక్రమం అర్ధాంతరంగా ముగించి కోనేటి చుట్టూ మాత్రమే తాత్కాలికంగా ఉత్స వాన్ని నిర్వహించడం తెలిసిందే.

కామాక్షి మహిళా సంఘంలో వివాదాలకు ముగింపు

పలకాలని సభ్యుల పిలుపు

తోటపల్లి గూడూరు, మార్చి 5, ప్రభాతవార్త : మండలంలోని ఈదూరు గ్రామంలోని కామాక్షి మహిళా సంఘంపై ఇటీవల వెలువడిన ఆరోపణల నేపథ్యంలో గురువారం సంఘ సభ్యులు మీడియా సమావేశం నిర్వహించారు. సంఘ కార్యకలాపాలపై అపోహలు తొలగించి పరస్పర అవగాహనతో ముందుకు సాగాలని సభ్యులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. సభ్యులు మాట్లాడుతూ తమ సంఘంలోని సభ్యురాలు ఎన్. పద్మావతి గత డిసెంబర్ నెలలో శ్రీనిధి ద్వారా రూ.50 వేల రుణం తీసుకున్న విషయం సంఘంలోని సభ్యులకు తెలిసినదేనని తెలిపారు. ఆ రుణానికి సంబంధించిన సంతకాలు కూడా సభ్యుల సమక్షంలోనే జరిగినట్లు వెల్లడించారు. ఈ విషయంలో సంఘంలో ఎలాంటి పెద్ద విభేదాలు లేవని స్పష్టం చేశారు. అలాగే సభ్యురాలు కవిత శ్రీనిధి ద్వారా రూ.75 వేల రుణం తీసుకున్నదీ, బ్యాంకు అనుసంధాన రుణంగా రూ.1.80 లక్షలు పొందినదీ సంఘ సభ్యులందరికీ తెలిసిన విషయమేనని వివరించారు. ఈ లావాదేవీలు అన్నీ సభ్యుల అవగాహనతోనే జరిగినట్లు తెలిపారు. ఇటీవల కొందరు చేసిన వ్యాఖ్యల వల్ల సంఘంపై అపోహలు ఏర్పడ్డాయని, వాస్తవ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని సభ్యులు పేర్కొన్నారు. సంఘంలో చిన్నపాటి అభిప్రాయ భేదాలు ఉన్నప్పటికీ పరస్పర చర్చల ద్వారా వాటిని పరిష్కరించుకునే ప్రయత్నం కొనసాగుతుందని తెలిపారు. సభ్యురాలు పద్మతో సీసీఎల్ రుణం విషయమై జరిగిన ఫోన్ సంభాషణను కూడా సభ్యులు వివరించారు. ఆ సమయంలో సభ్యురాలు కవిత ఫోన్ చేసి తమకు రూ. 2 లక్షల సీసీఎల్ రుణం అవసరమని తెలిపినట్లు చెప్పారు. అనంతరం సుధీర్ ఫోన్ తీసుకుని అదే విషయంపై మాట్లాడినట్లు తెలిపారు. ఈ విషయాన్ని సంఘ సభ్యులకు తెలియజేస్తానని పద్మ చెప్పినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా గ్రామ వీఓఏ ఆలపాక సుధా మాట్లాడుతూ, తాను దాదాపు పదేళ్లుగా వీఓఏగా పని చేస్తున్నానని తెలిపారు. ఈదూరు గ్రామంలోని మహిళా సంఘాలు సాధారణంగా సజావుగా కొనసాగుతున్నాయని చెప్పారు. చిన్నపాటి సమస్యలు ఉన్నా త్వరలోనే ఏపీఎం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి చర్చించి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎన్. పద్మావతి, చాముండేశ్వరి, కల్పన, శ్రావణి, శాంతమ్మ, పద్మ తదితర సభ్యులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఉచిత కంటి పరీక్షలు

– నరకూరులో మెగా ఐ క్యాంప్

తోటపల్లి గూడూరు, మార్చి 5, ప్రభాతవార్త : సుశీల నేత్రాలయం ఆధ్వర్యంలో తోటపల్లి గూడూరు మండలంలోని నరకూరు గ్రామంలో సిఐటియు కార్యాలయంలో గురువారం ఉచిత మెగా ఐ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని నిరుపేద ప్రజలు, ఆటో డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్న వారికి అవసరమైన చికిత్సతో పాటు ఆపరేషన్ అవసరమైతే ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడమే ఈ శిబిరం ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ ఉచిత మెగా ఐ క్యాంపులో సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా, నరకూరు సెంటర్ ఆటో యూనియన్ కార్యదర్శి గోపి, ఆటో కార్మికులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి తదుపరి చికిత్స కోసం వివరాలు నమోదు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో హైరర్ గోడౌన్ దగ్ధం

తోటపల్లి గూడూరు, మార్చి 5, ప్రభాతవార్త : మండలంలోని తోటపల్లి గ్రామంలో గురువారం తెల్లవారు జామున జరిగిన అగ్నిప్రమాదంలో హైరర్ గోడౌన్ పూర్తిగా దగ్ధమై భారీ నష్టం సంభవించింది. గ్రామానికి చెందిన నరసింహారావు హైరర్‌కు చెందిన గోడౌన్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు బాధితుడు మీడియాకు తెలిపారు. గురువారం వేకువజామున సుమారు మూడు గంటల సమయంలో పక్కింటి విద్యుత్ సర్వీస్ లైన్ తెగిపోవడంతో వచ్చిన విద్యుత్ రవ్వలు తమ హైరర్ గోడౌన్ పై పడినట్లు చెప్పారు. దీంతో క్షణాల్లోనే మంటలు వ్యాపించి గోడౌన్‌లో ఉన్న సామాగ్రి మొత్తం అగ్నికి ఆహుతైంది. అగ్నిప్రమాదం సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు.అప్పటికే గోడౌన్‌లో ఉన్న పరికరాలు,ఇతర సామాగ్రి పూర్తిగా కాలిపోయి భారీ నష్టం సంభవించింది. ఈఘటనలో దాదాపు రూ.40 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితుడు నరసింహారావు తెలిపారు.తాను గత 40 సంవత్సరాలుగా హైరర్ షాప్ నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నానని,ఒక్కసారిగా జరిగిన ఈఅగ్నిప్రమాదంతో జీవనాధారం కోల్పోయినట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం,సంబంధిత అధికారులు స్పందించి తనకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి

– ఎస్సై నాగార్జునరెడ్డి

ఇందుకూరుపేట, మార్చి 5, ప్రభాతవార్త : ప్రస్తుత డిజిటల్ యుగంలో మనుషుల కంటే సాంకేతికత వేగంగా మారుతోంది. ఇదే అదునుగా సైబర్ నేరగాళ్లు ప్రజలను నిలువునా దోచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇందుకూరుపేట ఎస్సై నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఇందుకూరుపేట మండలం ముదివర్తిపాలెం గ్రామంలో నిర్వహించిన సైబర్ నేరాల అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సైబర్ నేరగాళ్లు అనుసరించే కొత్త పద్ధతులపై ఆయన వివరించారు. బ్యాంకు అధికారులమంటూ ఫోన్ చేసి ఓటీపీ లేదా పిన్ నంబర్లు అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ చెప్పవద్దని హెచ్చరించారు. బ్యాంకు సిబ్బంది ఎప్పుడూ ఫోన్ కాల్ ద్వారా వ్యక్తిగత వివరాలు అడగరు. సోషల్ మీడియాలో వచ్చే అనుమానస్పద లింకులను క్లిక్ చేయవద్దని ఆకర్షణీయమైన ఆఫర్లు లేదా గిఫ్ట్ వోచర్ల పేరుతో వచ్చే మెసేజ్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తెలియని వ్యక్తులకు నగదు బదిలీ చేయవద్దని, కేవైసీ అప్‌డేట్ పేరుతో వచ్చే నకిలీ సందేశాలను నమ్మి మోసపోవద్దని కోరారు. తక్షణ రుణం ఇచ్చే యాప్‌ల విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఇవి వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించి బ్లాక్ మెయిల్ చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఒక వేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైతే, భయపడకుండా వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని లేదా డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ.సైబర్ క్రైమ్.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్సై తెలిపారు. అలాగే స్థానిక పోలీసు లకు సమాచారం అందించడం ద్వారా త్వరితగతిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, స్థానిక ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అనాధలకు ఆర్థిక చేయూత అందించిన ప్రిన్సిపాల్

ఉదయగిరి, మార్చి 5, ప్రభాతవార్త : ఉదయగిరి మండల పరిధిలోని గండిపాలెం ఏపీ రెసిడెన్సియల్ ప్రిన్సిపాల్ అబ్దుల్ గఫార్ మనసున్న మారాజు అని పెద్దలంటారు. గండిపాలెంలోని తల్లిదండ్రులను కోల్పోయిన బిడ్డలు ఇద్దరికి ఏపీ రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్ 50 వేల రూపాయలు ఆర్థిక చేయూత అందజేశారు. ఆయన నగదును బ్యాంకులో వేసిబుక్కులు వారి చేతికి ఇచ్చారు. వారి తండ్రి ఇటీవల మరణించడంతో ఏపీ రెసిడెన్షియల్ స్కూల్‌కి చైర్మన్‌గా వ్యవహరిస్తున్న రాపల్లి శ్రీనివాసులు మృతి చెందడంతో వారిద్దరి పిల్లలు ఒంటరి అయ్యారు. దీంతో పూర్వ ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి 50 వేల రూపాయలు పోగు చేసి వారి పేరు మీద పోస్టాఫీసులో డిపాజిట్ చేశారు. అనాధగా మారిన ఆ బిడ్డలకు మరింత చేయూతనివ్వాలని ఆయన కోరారు. వారి చదువులకు నేనున్నాను అండగా అంటూ ప్రిన్సిపాల్ ముందుకు వచ్చారు. అలాగే ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ వచ్చిన తర్వాత సుందరంగా తీర్చిదిద్దారు.



శభాష్ సానియా.. మౌనం నుంచి పుట్టుకొస్తున్న మధుర చిత్రాలు

ఉదయగిరి, మార్చి 5, ప్రభాతవార్త : మన మాటలు తనకు వినపడవు.. తన మనసులో మాట మనతో చెప్పలేదు. మాట్లాడలేదు వినికిడి శక్తి లేదు. కానీ తన భావాలను చిత్ర లేఖనం ద్వారా వ్యక్తపరుస్తూ అందరి చేత శభాష్ అనిపించుకుంటుంది. తనే ఉదయగిరిలోని దిలార్ భాయ్ వీధికి చెందిన సానియా.. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతుంది. తనకు వినే, మాట్లాడే శక్తి లేదని తల్లిదండ్రులు ఎంతో ప్రత్యేకంగా పెంచారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల సహకారం తనలో ఉన్న అంతర్లీన శక్తిని బయటకు తీసుకొస్తుంది. ఈ చిన్నారి ప్రతిభకు ఇచ్చిన ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సానియాను స్వయంగా కలిసి ప్రత్యేకంగా అభినందించారు. సానియా బొమ్మలు వేయటం గొప్ప కాదు తాను వేసే బొమ్మల్లో సామాజిక చైతన్యం కనిపించడం గొప్ప. తను వేసే బొమ్మల్లో సామాజిక చైతన్యం కనిపించటం గొప్ప. తాను ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థి అయి ఉండి కూడా సాధారణ విద్యను సాధారణ విద్యార్థులతో కలిసి అభ్యసించటం మరింత విశేషంగా మారిందని స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. చిన్నారిసానియా ప్రతిభను కొనియాడుతూ అందరూ ముక్తకంఠంతో ఆశీర్వదిస్తున్నారు. సానియా భవిష్యత్తు కోసం ప్రభుత్వం కూడా తోడ్పాటు అందిస్తే మరింత బాగుంటుందని మరింతగా ప్రోత్సహిస్తే జాతీయ స్థాయిలో ఈమా ప్రతిభ బయటకు వస్తుందని స్థానికులు అంటున్నారు.



నేటి నుండి గంగాదేవి పోతురాజుల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

వింజమూరు, మార్చి 5, ప్రభాతవార్త : వింజమూరు మండలం రావిపాడు గ్రామంలో శ్రీ గంగమ్మ తల్లి పోతురాజుల శిఖల కలశ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు శుక్రవారం నుండి నిర్వహింపబడుతున్నాయని గ్రామ గంగమ్మ తల్లి భక్త బృందం తెలియజేసింది. నేడు శుక్రవారం ఉదయం 6గంటలకు మంగళ వాయిద్యములతో కూడిన యాగశాల తోరణం బంధం వేదపఠనం పంచగవ్య ప్రాశనం ఆశ్చర్యాది రుద్విక్వర్ణము గమ్మిడిబందనము అఖండ ప్రజ్వలన వరుణపూజ తీర్ధ సంగ్రహణ కార్యక్రమాలతో దంపతుల యోగశాల ప్రవేశము ఉంటుందన్నారు. అలాగే సాయంత్రం ఐదు గంటలకు పల్పిక పూజ మృత్తి కాస గ్రహణం అంకురార్పణ అగ్ని ప్రతిష్ఠ దేవతా హోమము సకల దేవతా హోమములో నిర్వహించి తీర్ధ ప్రసాదములు అందించుట జరుగుతుందని తెలిపారు. 7వ తేదీ శనివారం ఉదయం 6గంటలకు వేద మంత్రం పటించుట మహా గణపతి పూజ దుర్గా సూక్త హోమములు గంగాదేవికి విశేష మూర్తి హోమంలు నిర్వహించెదరని తెలిపారు. సాయంత్రం 5గంటలకు విగ్రహములకు పంచామృతాభిషేకం బ్రహ్మోత్సవం పుష్పాదివాసం జరిపించబడుతుందని తెలిపారు. 8వ తేదీ ఆదివారం 7గంటలకు ఆలయ శుద్ధి గణపతి పూజ వాస్తు మండప ఆరాధన వాస్తు హోమము ప్రవేశ బలి పీఠా పూజలు నవధాన్యములతో నవరత్న స్థాపన యంత్రస్థాపన కావించెదరు 10 గంటల 58 నిమిషాలకు విగ్రహ ప్రతిష్ఠాపన జరుగుతుందని ఆలయ ధర్మకర్తలు కొండపల్లి చిన్న కొండయ్య చౌదరి నాగరత్నమ్మ, ఆలయ కార్యనిర్వాహకులు తెలిపారు. తదుపరి ప్రాణ ప్రతిష్ఠ కలాన్యాసం దృష్టిస్థాపన కుంభం దర్పణ ధ్యేను అమ్మవారి దర్శనము జయాది హోమము ఉద్యాసన కుంభాభిషేకం దీక్ష వివరణ అనంతరం ఆశీర్వచనాలు అందించబడునని తెలిపారు. కవున పరిసర గ్రామాల భక్తులు బంధుమిత్రులు కార్యక్రమాలకు విచ్చేసి జయప్రదం చేయాల్సిందిగా వారు కోరారు.

ఓటర్ల జాబితా ప్రచురణ

వింజమూరు, మార్చి 5, ప్రభాతవార్త : వింజమూరు మండలంలోని 12 పంచాయతీలకు సంబంధించిన ఓటర్ల జాబితాను ఈనెల 9వ తేదీన ప్రచురణ చేయనున్నట్లు ఎంపీడీవో కే.శ్రీనివాసరెడ్డి తెలిపారు. జనవరి 2026 నాటికి తయారు చేయబడిన అసెంబ్లీ నియోజకవర్గ ఓటర్ల జాబితాతో పాటు రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా కూడా తయారు చేసి ప్రచురణ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా తయారీకి రాష్ట్ర ఎన్నికల సంఘం అందజేసిన ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దీని వల్ల ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉంటుందని తెలియజేశారు. గతంలో తయారుచేయబడిన ఓటర్ల జాబితాకు ప్రస్తుతం తయారయ్యే ఓటర్ల జాబితా లోపరహితంగా ఉంటుందన్నారు. కావున పంచాయతీల ఓటర్లు గమనించగలరని ఆయన తెలి పారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

వింజమూరు, మార్చి 5, ప్రభాతవార్త : వింజమూరు మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్నట్లు మండల పరిషత్ అధ్యక్షురాలు వనిపెంట హైమావతి తెలిపారు. అందులో భాగంగానే వింజమూరు బాలురు ఉన్నత పాఠశాలలో ఈనెల ఒకటో తేదీ నుండి నిర్వహించిన విద్యా క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ పోటీలకు మండలం నుండి సుమారు 1400 మంది విద్యార్థులు పోటీలలో పాల్గొనగా 750 మంది విద్యార్థులు విజేతలుగా నిలిచారని వారికి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ చేతుల మీదుగా ఓవరాల్‌గా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారని, మిగిలిన విజేతలైన విద్యార్థులకు సమయాభావా ప్రభావం చేత అందజేయలేకపోయినా సందర్భాన్ని పురస్కరించుకుని ఎంపీపీ హైమావతి స్వయంగా ఆయా పాఠశాలలకు వెళ్లి విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులను అందజేసి మండల పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉన్న విద్యార్థినీ, విద్యార్థులు తమ యొక్క నైపుణ్యతను పెంపొందించుకునేందుకు ప్రభుత్వ ఉపాధ్యాయులు కృషి చేయాల్సిన అవసరం ఉందని అప్పుడే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చదివించినట్లయితే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అయ్యే అవకాశం ఉందన్నారు. తన పదవీ కాలంలో అభివృద్ధితో పాటు పాఠశాలలు బలోపేతమే లక్ష్యంగా పని చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గూడా నర్సా రెడ్డి, సీనియర్ నాయకులు వనిపెంట వెంకట సుబ్బారెడ్డి, సొసైటీ డైరక్టర్ కోదూరు నాగిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గురజాల గోపి, నాయకులు శ్రీనివాసులు, చెవుల చంద్ర, రఫీ, మాధవ, ఎన్నిపల్లి పెంచలరావు, ఆరికొండ శ్రీనివాసులు, సాధం ప్రవీణ్, ప్రధానోపాధ్యాయురాలు కల్పన, ఇతర సహచర ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాల వార్షిక తనిఖీ నిర్వహణ

మర్రిపాడు, మార్చి 5, ప్రభాతవార్త : మండలంలోని నాగినేని గుంట ప్రాథమిక పాఠశాలలో మర్రిపాడు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలకు చెందిన అన్ని రికార్డులను సమగ్రంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యాలను , విద్యార్థుల్లోని సామర్థ్యాలను పరిశీలించారు. ఈసందర్భంగా మండల విద్యాశాఖ అధికారి తిరుపతయ్య మాట్లాడుతూ ఈ పాఠశాలలో అన్ని రికార్డులు సక్రమంగా నిర్వహిస్తున్నారని, విద్యార్థుల్లో సామర్థ్యాలు బాగున్నాయని, ఉపాధ్యాయుల పనితీరు ఎంతో చక్కగా ఉందని ప్రశంసించారు. ఈకార్యక్రమంలో కదిరినాయుడుపల్లి క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు రవీంద్ర, టిఎన్‌పేట ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, రీసోర్స్ పర్సన్స్ రాజేంద్రకుమార్, ఉపాధ్యాయులు మస్తాన్‌బాష, అబ్దుల్ మునాఫ్, సిఆర్ఎంటిలు తిరుపతయ్య, కస్తూరయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

10వ తరగతి విద్యార్థులకు పరిక్షా సామాగ్రి పంపిణీ

మర్రిపాడు, మార్చి 5, ప్రభాతవార్త : మర్రిపాడు మండలం టిఎన్‌పేట ఉన్నతపాఠశాలలోని 10వ తరగతి పరిక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు సుబ్బారావు కోరిక మేరకు వారి స్నేహితుడు సీతారామపురం మండలానికి చెందిన కుర్రా రత్నయ్య యాదవ్ పరిక్షకు అవసరమైన ప్యాడ్‌లు, పెన్నలు తదితర సామాగ్రిని గురువారం పంపిణీ చే శారు. ఈసందర్భంగాఎంఇఒ తిరుపతయ్య మాట్లాడు తూ అన్ని దానాల్లోకన్నా విద్యాదానం చాలా గొప్పదని, విద్యకు ఖర్చుపెట్టిన ధనం ఎప్పటికీ వృథాకాదని ,దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్, సీనియర్ ఉపాధ్యాయులు కాలిబ్, రీసోర్స్ పర్సన్ రాజేంద్రకుమార్, సిఆర్ఎంటి కస్తూరయ్య, దాత మిత్ర బృందం సురేష్, రాజేంద్ర, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ముగిసిన ఉస్తాద్‌బాబా గంధ మహోత్సవం

అనుమసముద్రంపేట, మార్చి 5, ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఏఎస్‌పేటలో వెలసియున్న హజరత్ మీర్జా మహ్మద్ హుస్సేన్‌బేగ్ ఉరఫ్ ఉస్తాద్‌బాబా స్వాములవారి గంథమహోత్సవం గురువారం తహలీల్ ఫాతిహాతో ముగించారు. గత నాలుగు రోజుల నుండి గంథ మహోత్సవం సందర్భంగా జరిగిన వివిధ కార్యక్రమాలు గురువారంతో ముగిశాయి. తహలీల్ ఫాతిహా సందర్భంగా ఉస్తాద్‌బాబా దర్గాలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి నాతియా కలాం చదివి, ఖతమే ఖురాన్ పఠించి ప్రత్యేక దువా చేసి షిజరా చదివి సలాములు పాడారు. అనంతరం స్వామివారి సమాధికి గంథలేపనం చేసి భక్తులకు గంథప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమాన్ని దర్గా సజ్జాద నషీన్ అబ్బాస్ అలీబేగ్, మేనేజ్‌మెంట్ ఎండి రహమత్‌అలీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉస్తాద్‌బాబా కుమారులు సాని సజ్జాదా నషీన్ హాఫీజ్ ఇబ్రహీంబేగ్, రహమతుల్లాబేగ్, ఆస్థానాతీయగాయకులు గులం సంధానిబాషా, ఎస్‌జిఎన్ ఫయాజ్‌అహ్మద్ ఉస్తాద్‌బాబా , భక్త బృందం , స్థానికులు, శిష్యులు పాల్గొన్నారు.



పేద కుటుంబానికి ఆర్థిక సహాయం

కోట, మార్చి 5 ప్రభాతవార్త : మేజర్ పంచాయతీ కోటలోని శ్యామసుందరపురంలో చింతలపూడి కోటమ్మ మృతిచెందింది. ఆ మేరకు సమాచారం తెలుసుకున్న మద్దాలి ఛారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు ఆ పేద కుటుంబానికి తక్షణమే ఖర్చుల కింద రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు తీగల సురేష్ బాబు మాట్లాడుతూ 2026 జనవరి నెల నుంచి మద్దాలి సర్వోత్తమరెడ్డి ఆధ్వర్యంలో ట్రస్టు గా ఏర్పడి, పంచాయతీ పరిధిలో ఎవరైనా పేద కుటుంబాల్లోని వారు మృతిచెందితే ఆ కుటుంబాలకు తాత్కాలిక ఖర్చులు కింద ట్రస్టు తరపున రూ.5 వేలు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సేవా కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు తూపిలి రాధాకృష్ణారెడ్డి, మర్రి అనిల్, నాగార్జున, నందమోహన్, కృష్ణయ్య, మునిరాజా తదితరులు పాల్గొన్నారు.



ఊనుగుంటపాలెంలో తీరిన మంచినీటి సమస్య

కోట, మార్చి 5 ప్రభాతవార్త : కోట మండలం ఊనుగుంటపాలెం గ్రామంలో గత కొద్దిరోజులుగా చేతి బోరు మరమ్మతులకు గురై నీళ్ల సక్రమంగా రాక పోవడంతో ఆ గ్రామస్థులు అవస్థలు పడ్డారు. గురువారం ట్రాష్ పథకం కింద మరమ్మతులకు గురైన చేతి బోరును ఆర్‌డబ్ల్యుఎస్ ఏఇ అరవింద్ దగ్గరుండి బాగు చేయించారు. ప్రజలకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

రీసర్వేకు సర్వేయర్లు గుడ్‌బై

కోట, మార్చి 5 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రీసర్వేకు కోట మండల సర్వేయర్లు గుడ్‌బై చెప్పేశారు. కోట మండలం గూడలి, రుద్రవరం, చెందోడు, మద్దాలి తదితర గ్రామాల్లో రీసర్వే ప్రారంభమైంది. గత కొన్నిరోజులుగా సర్వేయర్లు సర్వే చేస్తున్నారు. అయితే తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు రీ సర్వేలో పాల్గొనేది లేదని కోట మండల సర్వేయర్లు గురువారం మరోసారి స్పష్టం చేశారు. ఇప్పటికే కోట మండల తహశీల్దార్ కె.జయజయరావుకు వినతిపత్రం అందజేశామని వారు చెప్పారు. సీనియారిటీ ఆధారంగా గ్రేడ్లు ఇవ్వాలని, జీతాలు పెంచాలని, ప్రమోషన్లు కల్పించాలని, రీసర్వే చేస్తున్న సర్వేయర్లకు ప్రత్యేక అలవెన్సులు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర సర్వేయర్ల యూనియన్ పిలుపు మేరకు తాము రీసర్వేలో పాల్గొనేది లేదని వారు స్పష్టం చేశారు.

పెంచలయ్యకు నివాళులు అర్పించిన కావలి ఎమ్మెల్యే

బిట్రగుంట, మార్చి 5, ప్రభాతవార్త : బోగోలు మండలం కొండ బిట్రగుంట కు చెందిన రావి రంగయ్య తండ్రి రావి పెంచలయ్య వృద్ధాప్యం కారణంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి గారు గురువారం వారి నివాసానికి చేరుకొని పెంచలయ్య పార్థివ దేహాన్ని దర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

సర్వేపల్లి నియోజకవర్గ పరిశీలికులుగా వీరి చలపతిరావు

కొడవలూరు, మార్చి 5, ప్రభాతవార్త : వైకాపా పార్టీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైకాపా రాష్ట్ర కార్యదర్శి వీరి చల పతి రావును నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియో జకవర్గం పరిశీలికులుగా నియమామించిన సందర్భంగా జగన్మోహన్ రెడ్డికి మరియు మాజీ మంత్రి ,రాష్ట్ర వైకాపా పిఏసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డికి విసిఆర్ ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు.

రైతులు సమస్యను స్వచ్ఛందంగా తెలపండి పరిష్కరిస్తాం : తహశీల్దార్ స్ఫూర్తి రెడ్డి

కొడవలూరు, మార్చి 5, ప్రభాతవార్త : మండలం గుండాలమ్మపాలెం గ్రామ సచివాలయంలో వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్ కార్యక్రమంలో భాగంగా మొదటి గ్రామ సభ కార్యక్రమం తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు జరిగిన రెవెన్యూ గ్రామ సభలో పాల్గొని అర్జీలను రెవెన్యూ అధికారులకు అందజేశారు.తహశీల్దార్ స్ఫూర్తి రెడ్డి మాట్లాడుతూ గ్రామసభలో 12 అర్జీలు రావడం వాటిలో ఫోన్ నెంబర్లు, ఆధార్, ఫోటో సరి చేయుటకు 10 అర్జీలును వెంటనే పరిష్కారం చేయడం జరిగింది. సర్వేనెంబర్ తప్పిదాలు సవరణకు 2 అర్జీలు, పూర్తి సమాచారం సేకరించి 10 రోజుల్లో కావలి ఆర్డీవోకు వివరాలను పంపడం తదుపరి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ విఆర్ఓ షేక్ బాబు, గ్రామ సర్వేయర్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలి

కోవూరు, మార్చి 5 ప్రభాతవార్త : గర్భవతులు, బాలింతలు క్రమం తప్పకుండా బలవర్ధకమైన పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉమా అన్నారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ అంగ న్వాడీ కేంద్రంలో గురువారం పౌష్టికాహార పక్షోత్స వాల సందర్భంగా పరిసరాల పరిశుభ్రత, పౌష్టికా హారంపై గర్భవతులకు, బాలింతలకు అవగాహన కార్య క్రమం చేపటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడేతూ ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో గర్భవతులకు, బాలింతలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అంది స్తున్నా మని, వాటిని వారు తప్పక తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను పరిసరాలను ఎల్లప్పుడూ పరిశు భ్రంగా ఉంచుకునేలా అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయాలు తగు చొరవ తీసుకోవాలన్నారు.ఈ సందర్భగంఆ కొత్తగా నమోదైన గర్భవతులను ఆహ్వానించి గర్భవతి ఆహ్వానం అనే వేడుకను సాంప్రదాయబద్ధంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త సుభాషిణి, ఆయా పద్మ, గర్భవతులు, బాలింతలు ఉన్నారు.

డిజిటల్ పద్ధతిలోనే జనభా గణన

రాపూరు, మార్చి 5, ప్రభాతవార్త : డిజిటల్ పద్ధతిలోనే ఈ పర్యాయం జనాభా గణన కార్యక్రమం వుంటుందని ఏఎస్ఓ విజయ్ తెలిపారు. రాపూరు మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం జనాభా గణనపై ఆయన గ్రామ రెవెన్యూ అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, విలేజ్ సర్వేయర్‌లకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. 2011 తరువాత 2021లో జనాభా లెక్కింపు నిర్వహించాల్సి వుండగా 2027లో ఈ జనాభా లెక్కింపు కార్యక్రమం జరుగుతుందని ఏఎస్ఓ తెలిపారు.మొదటి దశ మే 1వ తేది నుండి 30 వరకు గృహగణన కార్యక్రమం వుంటుందన్నారు.రెండవ దశ 27 ఫిబ్రవరి 2027 నుండి జనాభా గణన ప్రారంభమైతుందని చెప్పారు. ఇందులో బాగంగా విఆర్‌ఓలు, విలేజి సర్వేయర్‌లకు, పంచాయితీ కార్యదర్శులకు డేటా సేకరణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్ లక్ష్మీనరసింహం,డిప్యూటీ తహశిల్దార్ అశోక్, మండల రెవెన్యూ ఇనస్పెక్టర్‌రవి తేజ, మండల సర్వేయర్ శ్రీనివాసులు తదితరులున్నారు.



ఆత్మరక్షణ బాలికలకు అవసరం

కోవూరు, మార్చి 5 ప్రభాతవార్త : ఆపద సమయాల్లో బాలికలు ఆత్మరక్షణ కోసం కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్‌పై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని కరాటే మాస్టర్ రాజేష్ తెలిపారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గురువారం విద్యార్థినులకు మార్షల్ ఆర్ట్స్ పై శిక్షణా కార్యక్ర మాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని మార్షల్ ఆర్ట్స్ పై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని ఆపద సమయాల్లో వాటిని ఉపయోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన కరాటేలో ఉన్న మెళుకువలను వారికి అర్థమయ్యేరీతిలో విశదీకరించారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయిని సోఫియా కిరణ్మయి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. .



శరవేగంగా పెట్రోల్ బంక్ నిర్మాణ పనులు

కోవూరు, మార్చి 5 ప్రభాతవార్త : కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాంగణ సమీపంలో పోలీస్ శాఖకు సంబంధించిన స్థలంలో పెట్రోల్ బంక్ నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. పోలీస్ శాఖకు సంబంధించిన ఈ స్థలంలో హెచ్‌పీ తమకు సంబంధించిన పెట్రోల్ బంక్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. గత పక్షం రోజులుగా యుద్ధప్రాతిపదికన పెట్రోల్ బంక్ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. పోలీస్ శాఖకు సంబంధించిన ఇంజనీరింగ్ అధికారులు చేపట్టే నిర్మాణ ప నులు నాణ్యతా ప్రమాణాలతో ఉండాలని సంబంధిత కాంట్రాక్టర్లకు సూచనలిస్తున్నారు.



రమాదేవి చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే సతీమణి

కోవూరు, మార్చి 5 ప్రభాతవార్త : కోవూరు మండలం గంగవరం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు గూటూరు శ్రీధర్‌నాయుడు మాతృమూర్తి రమాదేవి ఇటీవల మృతిచెందారు. ఈ మేరకు గురువారం సుజాతమ్మ కాలనీలో శ్రీధర్‌నాయుడు నివాసానికి వెళ్లి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సతీమణి సుజాతమ్మ.. రమాదేవి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



శ్రీ రాజరాజేశ్వరి అమ్మ వారికి ప్రత్యేక పూజలు

గూడూరు, మార్చి 5, ప్రభాతవార్త గూడూరు పట్టణం లోని హైస్కూల్ రోడ్డులో వెలసియున్న శ్రీ రాజరాజేశ్వరి ఆలయ 11వ వార్షికోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి, వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి, గురు దక్షిణామూర్తి తదితర అమ్మవార్లు, స్వామి వార్లకు పూజలు జరిగాయి. రాజరాజేశ్వరి అమ్మవారు వెండి చీరలో భక్తులకు దర్శనమిచ్చారు. కలశారాధన, గణపతి పూజ, అమ్మవారి ఖడ్గమాల పూజ వంటి కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉభయదాతలుగా ఏలూరు వరదా రెడ్డి, విమలమ్మ, బట్టిరెడ్డి ఇంద్రసేనా మంజునాథ రెడ్డి, మాధురి, దువ్వూరు విజయభాస్కర్ రెడ్డి, ఉషా రాణి, కొండూరు కోదండ రామయ్య, శశికళ, నక్కా సుబ్రమణ్యం, ఇందు మాధవి వ్యవహరించారు.

అగ్ని ప్రమాదాల పై అవగాహన

గూడూరు, మార్చి 5, ప్రభాతవార్త ప్రతి ఒక్కరు అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన కలిగి ఉండాలని గూడూరు అగ్నిమాపక శాఖ అధికారి డి.వి.రమణయ్య పేర్కొన్నారు. గురువారం గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అగ్నిమాపక సిబ్బంది ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై ఆసుపత్రిసిబ్బందికి అవగాహన కల్పించారు. గూడూరు అగ్నిమాపక శాఖ అధికారి డి.వి.రమణయ్య మాట్లాడుతూ ఎక్కువగా షార్ట్ సర్క్యూట్, గ్యాస్ లీకేజీల వలన ప్రమాదాలు జరుగుతూ ఉంటాయని తెలిపారు. షార్ట్ సర్క్యూట్ జరగ కుండా నాణ్యమైన కేబుల్స్‌ను ఉపయోగించాలని సూచించారు. ముందు జాగ్రత్తగా ఫైర్ సేఫ్టీ యంత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని, చిన్న పిల్లలను గ్యాస్ సిలిండర్ల వద్దకు రానివ్వకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారులు శ్రీహరి, ప్రదీప్, రవీంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రెడ్ సంస్థచే పేద వికలాంగులకు నిత్యవసర వస్తువులు పంపిణీ

గూడూరు, మార్చి 5, ప్రభాతవార్త గూడూరు పట్టణంలోని స్థానిక త్యాగరాజా వీధి లోని శ్రీ కళ్యాణవీరభద్ర స్వామి దేవస్థానంలో రెడ్ సంస్థ ఆద్వర్యంలో ఇన్నర్ వీల్ ఆంధ్రమహిళా మండలి వారి సహకారంతో 37 మంది పేద వికలాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీచేసారు. ఈ కార్యక్రమానికీ ముఖ్య అతిథిగా డా.రోహినమ్మ విచ్చేశారు. బి. శ్వేత జన్మదినం సందర్భంగా వారి తల్లి బి.మాధురి (మాధురి మ్యాచింగ్ సెంటర్) 5000 అందజేశారు. ఇంకా ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు బి. మాధురి, కార్యదర్శి, విష్ణు వందన, శశిరేఖలు ఇంకా రెడ్ సంస్థ సభ్యులు జానా సుధీర్, పల్లం వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించిన సన్నపు రెడ్డి

గూడూరు, మార్చి 5, ప్రభాతవార్త ప్రయాణికులకు ఎప్పటికప్పుడు మెరుగైన వసతులు సమకూర్చేలా చర్యలు తీసుకుంటున్నామని త్వరలోనే కొత్త బస్సులు వస్తాయని నెల్లూరు ఆర్టీసీ జోన్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి వెల్లడించారు. గూడూరు పట్టణం లోని ఆర్టీసీ బస్టాండ్లో శుభమస్తు ఫౌండేషన్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఆర్టీసీ నెల్లూరు జోన్ చైర్మన్ సురేష్ రెడ్డి ఇన్చార్జ్ ఆర్డిఓ అనూష ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రయాణికులకు అనేక వసతులు సమకూరుస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో నూతన బస్సులు అందుబాటులోకి వస్తాయని శ్రీ శక్తి పథకం వల్ల ఆర్టీసీకి ఆదరణ పెరిగిందని అన్నారు. శుభమస్తు షాపింగ్ మాల్ వారి సహకారంతో ఆరో ప్లాంట్ ఏర్పాటు చేశామని ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయని త్వరలోనే వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. ప్రయాణికులకు అటు ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ యాజమాన్యం చూస్తుందని వెల్లడించారు. ఇంచార్జ్ ఆర్డిఓ అనూష మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ లో ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రయాణికులకు ఎంతో ఉపయోగపడుతుందని వెల్లడించారు. ఆర్టీసీ అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

చిరమణ పి హెచ్ సి కి ఏ సి బహుకరణ



నెల్లూరు, మార్చి 5, ప్రభాతవార్త : అనుమసముద్రంపేట మేజర్ న్యూస్ ఏఎస్ పేట మండలం చిరమన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి దివంగత కంచర్ల శేషయ్య నాయుడు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏ. సి ని బహుకరించారు ఈ సందర్భంగా మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు కంచర్ల రవీంద్రనాథ్, కంచర్ల రమేష్ తరపున యు. అంకయ్య చౌదరి, కంచర్ల సురేంద్ర పాల్గొని ఏ. సి ని పి హెచ్ సి వైద్యాధికారిణి బి జ్యోతి రాణి కు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఈఓ షేక్ షఫీ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో ఎంట్రప్రెన్యూర్‌షిప్ అభివృద్ధిపై శిక్షణ



కోట, మార్చి 5 ప్రభా తవార్త కోట మండలం విద్యాన గర్‌లోని ఎన్‌బి కెఆర్ ఐఎస్‌టిలో మెకా నికల్, ఇసిఇ, సిఎ స్‌ఇ, సివిల్ ఇంజనీరింగ్ తృతీ య సంవత్సరం విద్యా ర్థుల కోసం ఎంట్రప్రె న్యూ ర్‌షిప్ అవగాహన కార్యక్రమంపై ఒకరోజు శిక్షణా సదస్సు ను గురువారం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో జాతీయ సూక్ష్మ పరిశ్రమల సంస్థ, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలోని టెక్నికల్ సర్వీసెస్ సెంటర్, హైదరాబాద్‌లో డిప్యూటీ మేనేజర్‌గా పనిచేస్తున్న అబ్దుల్‌ఖాదర్ ముఖ్య అతిథిగా పాల్గొని శిక్షణ ఇచ్చారు. విద్యార్థులతో పరస్పర చర్చ జరిపి, ప్రస్తుత పరిస్థితుల్లో ఎంట్రప్రెన్యూర్‌షిప్ ప్రాముఖ్యతను వివరించారు. ఉద్యోగాల కోసం ఎదురు చూసే వారిగా కాకుండా ఉద్యోగాలు సృష్టించే వారుగా ఎదగాల్సిన అవసరాన్ని తెలియజేశారు. మహిళా వ్యాపా రవేత్తలు, ఎస్సీ వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ ప్రోత్సాహక పథకాల గురించి వివరించారు. దేశ ఆర్థిక అభివృద్ధిలో నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి, వ్యాపారాభివృద్ధి కార్యక్రమాల కీలకపాత్రను ఆయన వివరించారు. ఎన్‌బికెఆర్ డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి మాట్లా డుతూ టెక్నికల్ సర్వీసెస్ సెంటర్, హైదరాబాద్ వారు అందించిన సహకారాన్ని అభినందించారు. విద్యార్థు లు శిక్షణ సద్వినియోగం చేసుకుని వ్యాపార నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాసులు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి, ఈడీ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీహరిరెడ్డి, విభాగ అధ్యాపకులు, ఈడీ సెల్ కోఆర్డినేటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు మరింత వేగవంతం కావాలి



కోవూరు, మార్చి 5 ప్రభాతవార్త : కోవూరు మం డలంలోని అన్ని గ్రామాల్లో ప్రస్తుతం జరుగు తున్న గృహ నిర్మాణాలు మరింత వేగవంతం కా వాలని ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాసులు అన్నా రు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువా రం మండలంలోని అన్ని గ్రామాల ఇంజ నీరింగ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాదిలోగా ఇచ్చిన లక్ష్యాలు నూరుశాతం పూర్తయ్యేలా హౌసింగ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేక చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. లబ్దిదారులు కూడా పూర్తిస్థాయిలో సహకరించి సకాలంలో నిర్మాణాలు పూర్తయ్యేలా చొరవ తీసుకోవాలన్నారు. గృహ నిర్మాణశాఖ ఇన్‌చార్జి ఏఈ దిలీప్‌కుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.

వైభవంగా శ్రీరుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారి ఏకాంతసేవ

బుచ్చి మార్చి 5 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం మండలం లోని పంచేడు గ్రామంలో జరుగుతున్న శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి బ్రహ్మోత్సవాలలో చివరి రోజు ఏకాంత సేవ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. బ్రహ్మోత్సవాలలో ఏకాంతసేవ ఉత్సవం స్వామి అమ్మవార్లకు చాలా కీలకమైనది. ఏకాంతసేవలో ఉభయదేవేర్లకు భక్తులు ఏదైనా చెబితే స్వామి వారికి చేరుతుందని అర్చకులు తెలిపారు. పూజా కార్యక్రమాలను మేళ్ళ చెరువు నరసింహమూర్తి, మేళ్ళ చెరువు ఆంజనేయశర్మ నిర్వహించారు. ఉభయకర్తలుగా కీర్తిశేషులు మల్లవరపు వెంకటేశ్వరరావు, కుమార్తెలు, అలుళ్ళు, మల్లవరపు నరసింహారావు వ్యవహరించారు. కార్యక్రమాలను ఆలయ చైర్మన్ పెనబాక ప్రభాకర్‌రెడ్డి పర్యవేక్షించారు.

7న జనహితలో ఘనంగా మహిళా దినోత్సవ వేడకలు

నెల్లూరు, మార్చి 5, ప్రభాతవార్త విద్య 7న నగరంలోనిస్థానిక జనహిత వాత్స ల్య ఆశ్రమంలో మహిళా దినోత్సవ వేడకలను ఘనంగా నిర్వహించనున్నామని ఏపిహంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్‌రావు పేర్కొన్నారు. ఈ వేడకల్లో ముఖ్యఅతిథులుగా పాల్గొనేందుకు గురువారం జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సుజాత, అదనపు డిఎంఅండ్‌హెచ్‌ఓ ఖాదర్‌వలీలను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆశ్రమంలోని చిన్నారులు, వృద్ధులమధ్య ముందస్తుగా ఈ వేడుకలను నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ వేడుకల్లో ఆరోగ్యశాఖలో మహిలా అధికారులు, విశ్రాంత మహిళా ఉద్యోగులు, మానవసేవే మాధవ సేవ టీం సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేయ్యాలని కోరారు. సాంస్కృతిక కార్యక్రమాలు ,ఆటలు ,పాటలు నిర్వహించనున్నామన్నారు. నాయకులు అరవ పరిమళ, మురళీకృష్ణ, శేషగిరి రావు, నాగరాజు, జ్యోతి, సునీత, హరిప్రసాద్, ఉదయ్, మాధవి, సురేష్, పాల్గొన్నారు.

బియంఆర్ సౌజన్యంతో ఆర్టీసిలో ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించిన సురేష్ రెడ్డి

రాపూరు, మార్చి 5, ప్రభాతవార్త : మండల కేంద్రమైన రాపూరులోని ఆర్టీసి బస్టాండ్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను గురువారం ఎపియస్ ఆర్టీసి జోనల్ ఛైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నాగేంద్ర ప్రసాద్, నెల్లూరు ప్రజా రవాణా అధికారి షేక్ షమీమ్ ఇతర అధికారులతో కలసి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సురేష్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన స్త్రీ శక్తి పథకం మన రాష్టంలో అద్భుతంగా అమలు అవుతుందన్నారు. దీంతో పాటు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని బస్టాండ్‌లలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా బీయంఆర్ ట్రస్ట్ ద్వారా జిల్లాలోని పలు ఆర్టీసి బస్టాండ్‌లలో ఆర్ఓ వాటర్ ఫ్లాంట్‌లను ఏర్పాటే చేస్తున్నట్లు చెప్పారు. దీంతో పాటు ప్రయాణికులు కూర్చునేందుకు కుర్చిలు, ప్యాన్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాపూరు డిపో ఎంతో ప్రాధాన్యత కలిగిన డిపో అని ఈ డిపోలో అభివృద్ధి పనులకు ప్రతిపాద నులు సిద్దం చేస్తున్నట్లు చెప్పారు. సంస్థలోని కార్మికుల సంక్షేమం కోరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనేక సంస్కరణలు తీసుకోని వస్తున్నట్లు చెప్పారు. ఈడి నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ రాష్టంలో స్త్రీ శక్తి పథకం ద్వారా ఆర్టీసికి పెద్ద ఎత్తున ప్రయాణికులు పెరిగారన్నారు. త్వరలో మరిన్ని కోత్త ఎలక్ట్రిక్ బస్సులు రానున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా ప్రజారవాణాధికారి షేక్ షమీమ్ మాట్లాడుతూ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే సంస్థ లక్ష్యమని తెలిపారు. డిప్యూటీ సిటీయం రవికాంత్, డిస్టిక్ సివిల్ ఇజనీర్ షేక్ ఫయాజ్‌అహమద్, డిపో మేనేజర్ అనీల్‌కుమార్, డిపో సిబ్బంది, ప్రయాణికులు తదితరులున్నారు.

భూములు మావి పరిహారం వేరొకరికి

కావలి, మార్చి 5 ప్రభాతవార్త : గత మూడు దశాబ్దాలకు పైబడి చేతిలో ఉన్న భూములకు పరిహారం జాబితాలో మాత్రం తమ పేర్లు ఎక్కడా కనిపించకుండా చేస్తున్నారని కావలి రూరల్ మండలం చెన్నాయపాలెం పేద పట్టపుపాలెం గ్రామ పంచయితీల పొదుపుసంఘాల మహిళలు గురువారం ఆందోళన చేశారు. సందెమ్మపురం గ్రామ సమీపాన భూములున్న ప్రాంతానికి దాదాపు 700మంది పొదుపు మహిళలు తరలి వెళ్లి మా భూములను మాకు కేటాయించాలని పరిహారం కూడా మాకే అందజేయాలని నినాదాలు చేస్తూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పల్లెకారి తిరుపతమ్మ, ఎల్లంగారి వెంకమ్మ, నరసమ్మలు మాట్లాడుతూ గ్రామంలో 133,99 ఎకరాలకు సర్వేనెంబర్ 396 నుంచి 402 వంకు తమకే కేటాయించడం జరిగిందనారు. మహిళా బ్యాంకు ఆధ్వర్యంలో అడవులను తలపిస్తున్న భూములను ఎంతో కష్టపడి చదును చేసుకొన్నామని ఇప్పుడు ఆ భూములు కొందరు ఆక్రమించుకొన్నారన్నారు. ఇప్పుడు ఆ భూములు బిపిసిఎల్ కంపెనీకి నిమిత్తం సేకరిస్తూ తమకి పిరహారం లేదని చెప్పడం దారుణమన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించకపోతే ఎమ్మెల్యే, కలెక్టర్, మంత్రుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేవరకు పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. మహిళలు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

కావలి, మార్చి 5 ప్రభాతవార్త : కాలి డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకులు స్వర్గీయ దామిశెట్టి శ్రీనివాసనాయుడు సోదరుడు దామిశెట్టి మల్లికార్జునరావు లక్ష్మి శైలజ దంపతుల కు మార్తె సుమాంజలి వివాహం పట్టణంలోని ఎస్‌ఎంకే కన్వెన్షన్‌లో గురువారం జరిగింది. ఈ వివాహానికి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వివాహానికి విచ్చేసిన ఎమ్మెల్యేని డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మెన్ దామిశెట్టి బాల సురేష్‌బాబు, కరస్పాండెంట్ దామిశెట్టి సుదీర్‌నాయులు ఆప్యాయంగా పలకరిస్తూ స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వెంట పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

తెప్ప ఉత్సవంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు

కావలి, మార్చి 5 ప్రభాతవార్త : శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా జరిగిన తెప్ప ఉత్సవంలో తెప్ప మునిగిపోవడంతో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని కావలి డిఎస్‌పి పి.శ్రీధర్ గురువారం తెలిపారు. మాట్లాడుతూ బోగోలు మండలం కొండ బిట్రగుంట గ్రామంలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి స్వామివారి తెప్ప ఉత్సవం కోనేరులో వైభవంగా నిర్వహించారు. ఈ సంఘటనలో తెప్ప ఉత్సవం పూర్తి అయి తన తరువాత తెప్ప ఒరిగిపోవడం జరిగిందని తెలిపారు. స్వామివారికి ఎటువంటి ఆటంకం కలుగకుండా సురక్షితంగా తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ సంఘటనలో ఎటువంటి ప్రాణనష్టం కలగలేదని తెలిపారు. తెప్ప ఎందుకు మునిగిపోయిందో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

భక్తిశ్రద్దలతో ఆశ్వవాహనంపై దర్శనమిచ్చిన శ్రీనివాసుడు



కావలి, మార్చి 5 ప్రభాతవార్త : కావలి కచేరిమిట్ట, బాలాజీ గుడివీధిలో వెలసి ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో అత్యంత వైభవంగా జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి స్వామి కళ్యాణోత్సవం కన్నుల పండుగలా జరిగింది. గురువారం స్వామిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించి ఆశ్వవాహనంపై భక్తులకు దర్శింప చేశారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారికి నైవేద్యాలు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ ప్రాంతమంతా గోవింద నామస్మరణలతో మారుమ్రోగింది. ఆలయ అధ్యక్షులు అన్నవరం వెంకట సత్యనారాయణ, ప్రధాన అర్చకులు బుర్ర శేషాచార్యులు, పాలకమండలి సభ్యులు నరసింహారావు, కరుణాకర్, మధుతదితరులు పాల్గొని భక్తులకుఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకొన్నారు. ఉత్సవంలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకోవడం జరిగింది.

కాకాణి, ప్రసన్న,పూజితను కలసిన చలపతిరావు

కొడవలూరు, మార్చి 5 ప్రభాతవార్త: వైసీపీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వీరి చలపతిరావును నెల్లూరు జిల్లా, సర్వేపల్లి నియోజ కవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులుగా నియమితులైన సందర్భంగా వై ఎస్ఆర్ సిపి ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు , మాజీ మంత్రి సర్వే పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ కాకాణి గోవర్ధన్ రెడ్డి, మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, రాష్ట్ర మహిళావిభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజితలను నెల్లూరు లోని వారి నివాసంలో వీరి చలపతిరావు మర్యాద పూర్వకంగా కలసి పూలమొక్కను బహుకరించి కృతజ్ఞతలు తెలిపారు.

27 వారాల్లో పుట్టిన శిశువుకు కిమ్స్ ఎన్‌ఐసీయులో విజయవంతమైన చికిత్స

నెల్లూరు, మార్చి 5, ప్రభాతవార్త –వైద్యం తస్మిన్‌కి గర్భధారణ సమయంలో గర్భంలోని శిశువు గుండె స్పందనలు తగ్గిపోవడం గుర్తించడంతో అత్యవసరంగా కిమ్స్ ఆసుపత్రిలో సిజేరియన్ శస్త్ర చికిత్స నిర్వహించారు. 27 వారాల గర్భ కాలంలో జన్మించిన ఈ శిశువు బరువు కేవలం 1.2 కిలోల మాత్రమే ఉండి, జననం సమయంలో చాలా తీవ్రమైన పరిస్థితిలో ఉండడంతో వెంటనే అత్యవసర విభాగంలో ఇంట్యూబేషన్ చేసి ఎన్‌ఐసీయుకు తరలించారు. ఎన్‌ఐసీయలో ఈ శిశువుకు 35 రోజుల పాటు ప్రత్యేక వైద్య సంరక్షణ అందించబడింది. ప్రీమెచ్యూర్ శిశువుల్లో కనిపించే శ్వాసకోశ సమస్య అయిన రెస్పిరే డిస్ట్రెస్ సింద్రోమ్(ఆర్‌డీఎస్) రావడంతో సర్ఫాక్టెంట్ చికిత్స అందించారు. చికిత్స సమయంలో ఫీడ్ ఇన్‌టోలరెన్స్, సుప్రావెంట్రిక్యులర్ టాకీకార్డియా(ఎస్‌వీటీ), సెప్సిస్ వంటి క్లిష్ట పరిస్థితులను కూడా వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. కిమ్స్ ఎన్‌ఐసీయు వైద్య బృందం నిరంతర పర్యవేక్షణ, సమగ్ర చికిత్సతతో శిశువు ఆరోగ్యాన్ని మెరుగుపరిచి ప్రస్తుతం బరువు 1.6 కిలోలకు చేరుకున్న తర్వాత శిశువును ఆరోగ్యంగా డిశ్చార్జ్ చేశారు. ఇటువంటి అరుదైన, ఎంతో క్లిష్టమైనటువంటి చికిత్సలను కూడా మన కిమ్స్ హాస్పిటల్ నెల్లూరు నందు నియోనటాలజీ విభాగంలో మా యొక్క వైద్య బృందం డాక్టర్ భార్గవ్ నియోనటాలజిస్ట్, డాక్టర్ మురార్జి పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్, డాక్టర్ హిమబిందు పిడియాట్రిషన్, డాక్టర్ నవీన్ నియోనటాలజిస్ట్, డాక్టర్ లక్ష్మీ దుర్గ సీనియర్ గైనకాలజిస్ట్‌చే మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని ఈ అవకాశాన్ని అవసరమైన వారు వినియోగించుకోవచ్చునని మహా నగరాలకు వెళ్లవలసిన అవసరం లేకుండా మన నెల్లూరులోనే కిమ్స్ హాస్పిటల్‌లో క్లిష్టమైనటువంటి చికిత్సలకు కూడా వైద్యం లభిస్తుందని ఈ పత్రిక సమాచారం ద్వారా తెలియజేస్తున్నాము. ఇటువంటి క్లిష్టమైన చికిత్సను విజయవంతం చేసి బేబీని ఆరోగ్యంగా డిశ్చార్జి చేస్తున్నందుకు మా యొక్క వైద్య బృందాన్ని, నర్సింగ్ సిబ్బందిని యాజమాన్యం ద్వారా అభినందిస్తున్నాము. యూనిట్ హెడ్ అండ్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ రోహిణి ప్రియ లక్ష్మీ, డాక్టర్ శ్రీధర్ రెడ్డి మెడికల్ కోఆర్డినేటర్ కిమ్స్ హాస్పిటల్ తరుపున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నేటి నుండి మలబార్‌లో ఆర్టిస్ట్రీ షో

నెల్లూరు, మార్చి 5, ప్రభాతవార్త–విద్య : నేటి నుండి తమ షో రూంలో ఆర్టిస్ట్రీ బ్రాండెడ్ జ్యూవెలరీ షోను నిర్వహించనున్నామని మల బార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూం నిర్వాహకులు పేర్కొన్నారు. గురు వారం నగరంలోని స్దానిక ఆ షో రూంలో విలేకరుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నేటి నుండి 9వతేదీ వరకు ఈ షో జరుగుతుందన్నారు. ఈ షోలో జ్యూవెలరీని కొనుగోలు చేసిన వారికి ప్రత్యేక ఆపర్లను ఇవ్వనున్నామన్నారు. బంగారం, రత్నాభరనాలు, అన్‌కట్ ఆభరణాలపై తరు గును 40శాతం వరకు, వజ్రాల విలవపై 30శాతం తగ్గించటం జరుగుతుందన్నారు. వివాహ మహోత్స వాల, శుభకార్యాలకు, తమ షోరూంలో ఉత్తమమైన ,వివిధ మోడల్లు అందబాటులో ఉన్నాయన్నారు. అం దరూ ఈ షోలో పాల్గొని విజయవంతం చేయ్యాలని వారు కోరారు. అనంతరం పుర మహిళలు ప్రదర్శించిన షోఅందరిని విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు .

టిడిపి అనుబంధ కమిటీలలో మహిళలు, యువతకు పెద్దపీట వేయాలి :ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

కోవూరు, మార్చి 5, ప్రభాతవార్త : మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ పరిధిలోని అనుబంధ విభా గాల కమిటీల నియామకంపై కీలక సమీక్షా సమా వేశం జరిగింది. ఈ సమావేశంలో కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొని కమి టీల నియామక విధివిధానాలపై తమ అమూ ల్యమైన సూచనలు చేశారు. సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతంలో మహిళల పాత్ర అనిర్వచనీయమని పేర్కొ న్నారు. అనుబంధ కమిటీలలో మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని అలాగే ఉత్సా హవంతులైన యు వతకు ఎక్కువ అవకాశాలు ఇవ్వాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రతిపాదించారు. ప్రతి నియోజకవర్గానికి సమా న ప్రాధాన్యతనిస్తూ క్షేత్రస్థాయిలో పార్టీ వాణిని వినిపించేలా కమిటీల కూర్పు ఉండాలని ఆమె సూచించారు. పార్టీ అనుబంధ సంఘాలు సమన్వయంతో పనిచేసినప్పుడే పార్టీ మరింత బలోపేతం అవు తుందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్పష్టం చేశారు. మంత్రులు ఆనం రామ నారాయణరెడ్డి, పొంగూరు నారాయణ, ఎమ్మెల్సీ రామ్ భూపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ బీద రవి చంద్రతో పాటు జిల్లాలోని ఇతర ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నేతలు కమిటీల రూపకల్పనపై చర్చించి తమ సూచనలు సలహాలు అందజేశారు

జిల్లాలో ఇంటర్ పరీక్షా కేంద్రాలనుతనిఖీ చేసిన ఆర్‌జేడీ పద్మ

నెల్లూరు, మార్చి 5, ప్రభాతవార్త–విద్య : జిల్లాలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు జరుగుతు న్న కేంద్రాలను గుంటూరు ఆర్జేడి జే.పద్మ తనిఖీచేశారు. ఇందలో భాగంగా కావలి లోని పరీక్షా కేంద్రాలతోపాటూ పోలీసు స్టేషన్స్‌లో నిపరీక్షా పత్రాల పంపిణీ, నెల్లూరు నగరంలోని కేఏసీ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న స్పాట్ వాల్యూ షన్ సెంటర్స్‌ను పరిశీలించి సిబ్బందితో మాట్లాడి పలు సూచనలుచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు అన్నీ సెంటర్స్‌లో, స్పాట్ వాల్యూషన్‌లో నిబంధనల మేరకు సిబ్బంది పనిచేయటం సంతోషంగా ఉందని, రానున్న పరీక్షల్లో కూడా ఇలానే పనిచేయ్యాలని కోరారు. కాగా గురువారం జరిగిన పరీక్షల్లో జన రల్ విభాగంలో 5066మంది హాజరు కావాల్సి ఉండగా 4768మంది హాజరు కాగా298మది గైర్హాజరైయ్యారు. వోకేషనల్ విభాగంలో 1232మంది హాజరు కావాల్సి ఉండగా 1087మంది హాజరైయ్యారు. 145మంది గైర్హాజరైయ్యారు. పరీక్షా కేంద్రాలను ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి టి.వరప్రసాద్‌రావు 2 కేంద్రాలను పరిశీలించి సిబ్బందికిసూచనలు చేశారు. అలాగే డివిఈఓ 3 కేంద్రాలు, డిఈసి సభ్యులు 5 కేంద్రాలు, సిట్టింగ్, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు 28కేంద్రాలను పరిశీలించారు.

మహిళా క్రీడోత్సవాలను విజయవంతం చేయాలి



కోవూరు, మార్చి 5 ప్రభాతవార్త : నెల్లూరులోని ఏసీ స్టేడియంలో శుక్రవారం నుంచి నిర్వహిస్తున్న మహిళా క్రీడోత్సవాలను పూర్తిస్థాయిలో సహకరించి విజయవంతం చేసేలా మహిళా ఉద్యో గులు చొరవ తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ నాన్ గెజి టెడ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు , కోవూరు సబ్ ట్రెజరీ అధికారి కిరణ్‌కుమార్ గురువారం ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 8వ తేది అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఉన్న మహిళా ఉద్యోగులకు రెండు రోజుల పాటు క్రీడోత్సవాలను నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ పూర్తిస్థాయిలో అనుమతి కూడా ఇచ్చారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కోవూరు మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు ఈ పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కోవూరు తాలూకా ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షుడు కోటేష్, మహిళా ప్రతినిధులు, కార్యాలయ పర్యవేక్షకులు ఉషారాణి, తదితరులు ఉన్నారు.